
ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు , జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts
సంపుటి - 02 సంచిక -359 పేజీలు - 8 వెల - 03/- శుక్రవారం 17 ఏప్రిల్ 2026



# ఏపీకి 38, తెలంగాణకు 26

- డీలిమిటేషన్‌పై అమిత్ షా కీలక ప్రకటన
- లోక్‌సభ స్థానాల పునర్విభజనపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా హామీ
- డీలిమిటేషన్ వల్ల దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరగదని స్పష్టత
- ఏపీలో 25 నుంచి 38కి, తెలంగాణలో 17 నుంచి 26కి సీట్లు పెరుగుతాయని వెల్లడి
- ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని అమిత్ షా విమర్శ

2లో.

# డీలిమిటేషన్‌తో దక్షిణాదికి అన్యాయం జరగదు

## పార్లమెంటులో ప్రధాని మోడీ

**మహిళా బిల్లుతో చరిత్ర సృష్టిద్దాం**

- ఇందులో ఎలాంటి రాజకీయం లేదు
- 30 ఏళ్లుగా మహిళలు ఎదురు చూస్తున్నారు
- వారికి అవకాశం ఇవ్వడం మన బాధ్యత
- చట్టసభల్లోనూ వారి సత్తా చాటేలా చేద్దాం
- ఈ బిల్లు ఆమోదంలో నాకు క్రెడిట్ వద్దు
- ఏకగ్రీవంగా ఆమోదించే విపక్షాలకే దక్కుతుంది
- దీనిని విస్మరించే వారిని మహిళలు క్షమించరు
- ఉత్తరాది, దక్షిణది అంటూ విభజన తేవద్దు
- డీలిమిటేషన్‌తో దక్షిణాదికి ఎలాంటి అన్యాయం జరగదు
- మహిళా బిల్లుపై పార్లమెంటులో ప్రధాని మోడీ ప్రసంగం



**న్యూఢిల్లీ,ఏప్రిల్ 16, (రిపబ్లిక్ న్యూస్):** మహిళా రిజర్వేషన్ బిల్లును రాజకీయ కోణంలో చూడవద్దు అని ప్రధాని మోదీ అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు ఏ పార్టీకి అనుకూలం కాదు అన్నారు. దానికి రాజకీయ రంగు పూయవద్దు అన్నారు. ఎవరు బాధ్యులైనా, ఇప్పటికే మహిళా రిజర్వేషన్ బిల్లును ఆలస్యం చేశామన్నారు. ఈ బిల్లులను తీసుకువచ్చిన సక్సెస్ ట్రెజరీ బెంచ్‌లకు కానీ, మోదీకి కానీ దక్కదని, ఇది భారత ప్రజాస్వామ్యానికి దక్కుతుందని ఆయన అన్నారు. లోక్‌సభలో డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ బిల్లులను ప్రవేశపెట్టిన నేపథ్యంలో ప్రధాని మోదీ ప్రసంగించారు. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ప్రవేశపెట్టిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లుపై ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళా రిజర్వేషన్ బిల్లు అంశంలో క్రెడిట్ ఎవరిదన్న దానిపై ఆలోచించరాదు అన్నారు. కావాలంటే మీరు క్రెడిట్ తీసుకోవచ్చు అని ఆయన ప్రతిపక్షాలకు చెప్పారు. ముందుగా 33 శాతం మంది మహిళలు ఇక్కడకు రావాలన్నారు. భారతీయ సోదరీమణులను నమ్మండి అని, వారి ఇంటెలిజెన్స్‌ను గుర్తించాలన్నారు. నారీ శక్తి వికసిత్ భారత్‌కు **మిగతా 2లో...**


# ఆర్థిక వృద్ధిపై దృష్టి పెట్టండి

**అధికారులకు ముఖ్యమంత్రి ఆదేశం**
**ముగిసిన ఏడాది ఆదాయ వ్యయాలపై చర్చ**



**అమరావతి :ఏప్రిల్ 16, (రిపబ్లిక్ న్యూస్):** వివిధ శాఖల్లో వృద్ధిపై అధికారులు దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఆర్థికశాఖపై గురువారం ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ముగిసిన ఆర్థిక సంవత్సరంలో ఆదాయ వ్యయాలు, జిఎసిపి వృద్ధి వంటి అంశాలపై సమీక్షించారు. ప్రధానంగా మూడు కీలక రంగాల్లో వృద్ధిని మరింతగా సాధించేందుకు తద్వారా స్థూల రాష్ట్ర ఉత్పత్తిని పెంచేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు చేశారు. కొత్త **మిగతా 2లో...**

## ఇజ్రాయెల్-లెబనాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది: ట్రంప్



2లో.



## ఇండియా, పాకిస్తాన్‌లా విభజించారు

**తెలంగాణ, ఏపీ విభజనపై బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య వివాదాస్పద వ్యాఖ్యలు**
**ప్రతిపక్ష ఎంపీల మండిపాటు**
**క్షమాపణ చెప్పాలని డిమాండ్**

**న్యూఢిల్లీ ఏప్రిల్ 16, (రిపబ్లిక్ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుపై బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. గురువారం లోక్‌సభలో మహిళా రిజర్వేషన్లు, సీట్ల పెంపు సవరణ బిల్లులపై చర్చలో భాగంగా రాష్ట్ర విభజనను తప్పుబట్టేలా విమర్శలు చేశారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటును పాకిస్తాన్‌తో పోల్చారు**మిగతా 2లో...**

## ఇదేం రాక్షస మనస్తత్వం?

- వైసీపీ, జగన్‌పై మంత్రి నారా లోకేశ్ తీవ్రస్థాయిలో విమర్శలు
- రాష్ట్రానికి కంపెనీలు వస్తుంటే తరిమేస్తామనడం రాక్షస మనస్తత్వం అంటూ చురక
- మత్స్యకారుల పిల్లలకు వెయ్యికి పైగా ఉద్యోగాలు వస్తుంటే అడ్డుకుంటారా అని ప్రశ్న
- తల్లిని, చెల్లిని గెంటేశారంటూ పరోక్షంగా ఘాటు వ్యాఖ్యలు

**అమరావతి :ఏప్రిల్ 16, (రిపబ్లిక్ న్యూస్):** రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్, ప్రతిపక్ష వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డిని ఉద్దేశిస్తూ తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. రాష్ట్రానికి మంచి చేసే కంపెనీలు వస్తుంటే అడ్డుకోవడం దుర్మార్గమని, ఇది సైకోయిజం తప్ప మరొకటి కాదని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. ఈ మేరకు లోకేశ్ తన సోషల్ మీడియా ఖాతాలో ఓ పోస్ట్ పెట్టారు.**మిగతా 2లో...**



## నారీ శక్తి చట్టం చరిత్రాత్మకం


- మహిళా రిజర్వేషన్ బిల్లు చరిత్రాత్మక ముందడుగు అని కొనియాడిన పవన్
- మహిళా సాధికారతకు జనసేన పార్టీ కట్టుబడి ఉందని స్పష్టీకరణ
- వివిధ రంగాల్లో రాణిస్తున్న భారత మహిళల విజయాలను ప్రస్తావించిన పవన్
- నారీశక్తి అనేది నినాదం కాదని, మన నాగరికతకు బలమని వ్యాఖ్య
- రాజ్యాంగ రూపకల్పనలో మహిళల పాత్రను గుర్తు చేసుకున్న జనసేనాని

**అమరావతి :ఏప్రిల్ 16, (రిపబ్లిక్ న్యూస్):** ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో తీసుకువచ్చిన 'నారీ శక్తి వందన్ అధినియం సవరణ బిల్లు' ఒక చరిత్రాత్మక ముందడుగు అని ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించడం ద్వారా పాలనలో వారికి సముచిత స్థానం దక్కుతుందని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.**మిగతా 2లో...**



## మొదలైన జనగణన

**చరిత్రలో తొలిసారిగా పూర్తిగా డిజిటల్ విధానంలో జనగణన**



- ఏపీలో జనగణన-2027 తొలిదశ ప్రక్రియ
- ప్రజల కోసం కొత్తగా స్వీయ గణన (సెల్ఫ్ ఎన్యూమరేషన్) సదుపాయం
- తప్పుడు సమాచారం ఇస్తే క్రిమినల్ చర్యలు తప్పవని ప్రభుత్వం హెచ్చరిక
- ఎన్యూమరేటర్లుగా 80 శాతం గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల నియామకం

**అమరావతి :ఏప్రిల్ 16, (రిపబ్లిక్ న్యూస్):** ప్రపంచంలోనే అతిపెద్ద గణాంక కార్యక్రమమైన భారత జనగణన-2027కు ఏపీలో రంగం సిద్ధమైంది. తొలిసారిగా పూర్తిగా డిజిటల్ విధానంలో నిర్వహిస్తున్న ఈ బృహత్తర కార్యక్రమంలో మొదటి దశ ఇవాళ్టి నుంచి ప్రారంభం కానుంది. తొలి విడతలో భాగంగా ఇళ్ల జాబితా, గృహ గణన**మిగతా 2లో...**



## దేశవ్యాప్తంగా మండుటెండలు

**అప్రమత్తంగా ఉండాలన్న ఐఎండి**


**న్యూఢిల్లీ,ఏప్రిల్ 16, (రిపబ్లిక్ న్యూస్):** దేశ వ్యాప్తంగా ఎండలు దంచికొడుతున్నాయి. ఉదయం 8 గంటల నుంచే భానుడు భగభగమండుతున్నాడు. మధ్యాహ్నం బయట తిరగాలంటే భయపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. దేశంలోని చాలా ప్రాంతాల్లో 40 డిగ్రీలకు పైగా **మిగతా 2లో...**

## కర్నూలు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం..

**8 మంది భక్తుల మృతి**

కర్నూలు జిల్లా మంత్రాలయం మండలంలో ఈరోజు తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. శ్రీ రాఘవేంద్రస్వామి వారి దర్శనానికి వెళుతున్న భక్తుల వాహనం ప్రమాదానికి గురవడంతో 8 మంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మరో 12 మంది గాయపడ్డారు.

2లో.



- మంత్రాలయం సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం
- బొలెరో వాహనాన్ని ఢీకొట్టిన రెడీమిక్స్ లారీ
- ఘటనలో 8 మంది కర్ణాటక భక్తులు అక్కడికక్కడే మృతి
- మరో 12 మందికి తీవ్ర గాయాలు.. ఆసుపత్రికి తరలింపు
- రాఘవేంద్ర స్వామి దర్శనానికి వెళ్తుండగా ఘటన

# నారీ శక్తి చట్టం చరిత్రాత్మకం

**మొదటి పేజీ తరువాయి**

మహిళా సాధికారతకు జనసేన పార్టీ మాటలతో కాకుండా చేతలతో ఎప్పుడూ మద్దతుగా నిలుస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా తన అభిప్రాయాలను పంచుకున్న పవన్ కల్యాణ్, "2019 ఎన్నికల్లో మేము వాగ్దానం చేసినట్లుగా మహిళలకు 33 శాతం రిజర్వేషన్ల పట్ల మా నిబద్ధత, సమాన అవకాశాలు, సరైన ప్రాతినిధ్యంపై మాకున్న విశ్వాసాన్ని ప్రతిబింబిస్తుంది" అని తెలిపారు. మహిళలు సమాజానికి పునాది అని, కుటుంబాలను తీర్చిదిద్దడం నుంచి దేశ నిర్మాణంలో పాలుపంచుకోవడం వరకు వారి పాత్ర వెలకట్టలేనిదని అన్నారు. "మహిళ ఎదిగితే దేశం ఎదుగుతుంది. ఇది వారికి కొత్త హక్కులు ఇవ్వడం కాదు, వారికి న్యాయంగా చెందాల్సిన వాటిని తిరిగి ఇవ్వడం. బలమైన మహిళలు బలమైన కుటుంబాలను నిర్మిస్తారు. బలమైన కుటుంబాలు బలమైన దేశాన్ని నిర్మిస్తాయి. ఇకపై 'నారీ శక్తి' కేవలం నినాదం కాదు, మన నాగరికతకు బలంగా నిలుస్తుంది. న్యాయమైన, సమానమైన, సాధికారత కలిగిన భారతదేశాన్ని నిర్మించడానికి ఈ స్ఫూర్తితో ముందుకు సాగుదాం" అని పవన్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో రాణిస్తున్న భారత మహిళల విజయాలను ఆయన కొనియాడారు. సైప్రస్‌లో జరిగిన ఉమెన్స్ క్యాండిడేట్స్ టోర్నమెంట్‌లో గెలిచి, ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్‌కు సవాల్ చేసే హక్కును పొందిన తొలి భారతీయ మహిళగా ఆర్. వైశాలి చరిత్ర సృష్టించడాన్ని ప్రస్తావించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఇస్రో శాస్త్రవేత్త రీతూ కరిధాల్ నుంచి ఒలింపిక్స్‌లో పీవీ సింధు, మీరాబాయి చాను, బాక్సింగ్‌లో నిఖత్ జరీన్ వరకు ఎందరో మహిళలు దేశానికి స్ఫూర్తిగా నిలుస్తున్నారని అన్నారు. రాజ్యాంగ రూపకల్పనలో కీలక పాత్ర పోషించిన దాక్షాయణి వేలాయుధన్, హంసా మెహతా, దుర్గాబాయి దేశ్‌ముఖ్, విజయలక్ష్మీ పండిట్, రాజకుమారి అమృత్ కౌర్ వంటి వారి సేవలను పవన్ గుర్తు చేసుకున్నారు. "ప్రతిభకు అవకాశం తోడైనప్పుడు, మహిళలు నాయకత్వం వహిస్తారు, రాణిస్తారు, దేశాలకు స్ఫూర్తిగా నిలుస్తారని ఈ విజయాలన్నీ నిరూపిస్తున్నాయి" అని ఆయన పేర్కొన్నారు.

# ఇదేం రాక్షస మనస్తత్వం?

**మొదటి పేజీ తరువాయి**

దేశ రక్షణకు ఉపయోగపడే అధునాతన బోట్లు తయారు చేసే కంపెనీ రాష్ట్రానికి వస్తుంటే స్వాగతించాల్సింది పోయి, తరిమేస్తామనడం ఎలాంటి మనస్తత్వమని లోకేశ్ ప్రశ్నించారు. ఈ కంపెనీ ద్వారా మత్స్యకారుల పిల్లలకు వెయ్యికి పైగా ఉద్యోగాలు వస్తాయంటే ఆనందించకుండా అడ్డుకుంటాననడం రాక్షస మనస్తత్వమే అవుతుందని అన్నారు.

ఇదే క్రమంలో ఆయన జగన్‌పై పరోక్షంగా వ్యక్తిగత విమర్శలు కూడా చేశారు. "తల్లిని తరిమేశారు, చెల్లిని గెంటేశారు. దైవం అంటే భక్తి లేదు. దేశం అంటే ద్వేషం. నిలువెల్లా స్వార్థం, మనసంతా విధ్వంసంతో రప్పా రప్పా నరుకుతాం, అమరావతిని మార్చేస్తాం, కట్టినవన్నీ కూల్చేస్తాం, కంపెనీలన్నీ వెళ్లగొడతాం.. ఏమిటీ దుర్మార్గ పనులు జగన్ మోహన్ రెడ్డి గారూ!" అని తన పోస్టులో లోకేశ్ నిలదీశారు. ప్రతిపక్షం తీరును ఆయన 'సైకోయిజం'గా అభివర్ణించారు.

# మొదలైన డిజిటల్ జనగణన

**మొదటి పేజీ తరువాయి**

(హౌస్ లిస్టింగ్, హౌసింగ్ సెన్సస్) చేపడుతున్నట్లు రాష్ట్ర జనగణన డైరెక్టర్ జె. నివాస్ తెలిపారు. బుధవారం అమరావతి సచివాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.

ఈసారి జనగణన ప్రక్రియలో ప్రజలే స్వయంగా తమ వివరాలు నమోదు చేసుకునేందుకు 'స్వీయ గణన' (సెల్ఫ్ ఎన్యూమరేషన్) సదుపాయాన్ని కల్పించినట్లు నివాస్ వెల్లడించారు. రాష్ట్రంలో ఈ నెల 16 నుంచి 30వ తేదీ వరకు ఈ అవకాశం అందుబాటులో ఉంటుందని చెప్పారు. ప్రజలు ఈ విధానాన్ని వినియోగించుకోవచ్చని లేదా ఎన్యూమరేటర్లు ఇంటికి వచ్చినప్పుడు వారికి సహకరించవచ్చని కోరారు. ప్రజలు ఇచ్చే సమాచారం అత్యంత భద్రంగా ఉంటుందని, ఎలాంటి ఆందోళన అవసరం లేదని భరోసా ఇచ్చారు. జనగణన విధులకు ఆటంకం కలిగించినా లేదా ఉద్దేశపూర్వకంగా తప్పుడు సమాచారం అందించినా క్రిమినల్ చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా ఎన్యూమరేటర్లుగా 80 శాతం గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులనే నియమించినట్లు స్పష్టం చేశారు. మిగిలిన 20 శాతం ఇతర శాఖల ఉద్యోగులు ఈ విధుల్లో పాల్గొంటారని వివరించారు.

# ఇండియా, పాకిస్తాన్‌లా విభజించారు

**మొదటి పేజీ తరువాయి**

. " బ్రిటీషర్స్ కంటే చెత్తగా తెలుగు రాష్ట్రాన్ని కాంగ్రెస్ విభజించింది. ఆనాడు ఇండియా-పాకిస్తాన్ విభజన మాదిరిగా తెలంగాణ, ఏపీని విభజించారు. విభజన సమయంలో కాంగ్రెస్ వ్యవహరించిన తీరుతో ఇప్పటికీ రెండు తెలుగు రాష్ట్రాల మధ్య ఘర్షణ వాతావారణం నెలకొంది' అని ఆయన విమర్శించారు. అలాగే డీలిమిటేషన్‌పై ప్రతి పక్షాలు దక్షిణాది రాష్ట్రాల ప్రజలను తప్పదారి పట్టిస్తున్నాయని తేజస్వీ ఆరోపించారు. మహిళా రిజర్వేషన్, తదితర బిల్లులను ఎలాగైనా అడ్డు కోవాలని, ప్రతిపక్షాలు కొత్తదారులు వెతుకుతు న్నాయని మండిపడ్డారు. ఈ సందర్భంగా దేశంలో నియోజకవర్గాల పునర్విభజన విషయంలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపాదించిన హైబ్రీడ్ ఫార్ములాపై తేజస్వీ సభలో ప్రస్తావిం చారు. ఆ ప్రతిపాదనను ఆయన కొట్టిపారేశారు. సీట్ల సంఖ్య ఆధారంగా జీడీపీకి ముడిపెట్టాలన్న సీఎం రేవంత్‌రెడ్డి సలహా అత్యంత తెలివి తక్కువైనదని అన్నారు. అలాంటి ప్రతిపాదనతో ముందుకెళితే ఒక వ్యక్తి, ఒక ఓటు అన్న రాజ్యాంగంలోని ప్రాథమిక సూత్రానికి విలువే ఉండదన్నారు. రాష్ట్రాల ఆదాయం ఏటా మారుతూ ఉంటుందని, దానిని డీలిమిటేషన్ ప్రతిపాదికన తీసుకోవడం సరికాదని చెప్పారు. ఆదాయం ప్రకారం ఓట్లు ఇవ్వాలని అనుకుంటే.. దేశంలో అత్యంత ఆదాయనం ఉన్న అంబానీ లక్ష ఓట్లు ఇవ్వాల్సి వస్తుందని సెటైర్లు వేశారు.

**తేజస్వీ వ్యాఖ్యలపై కాంగ్రెస్ ఫైర్**

తేజస్వీ వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేతలు ఫైర్ అయ్యారు. పార్లమెంట్ ఆవరణలో ఎంపీలు తేజస్వీకి గట్టి కౌంటర్ ఇచ్చారు. తెలంగాణ ఏర్పాటుపై తేజస్వీ వ్యాఖ్యలుడ మరోసారి బీజేపీ పార్టీ అక్కసు బయటపెట్టాయని మండిపడ్డారు. అసలు సంబంధమే లేని అంశంలో తెలంగాణ విభజనను తీసుకురావడమే ఇందుకు నిదర్శనమని అన్నారు. ప్రధాని మోడీ, అమిత్ షా ప్రోద్బలంతోనే తేజస్వీ ఇలాంటి వ్యాఖ్యలకు సిద్ధపడ్డారన్నారు. తెలంగాణ బిడ్డల ఆత్మ బలిదానాలతో సాధించుకున్న తెలంగాణ ఏర్పాటును పార్టీ ఎంపీ వక్రీకరిస్తోన్నాడ రాష్ట్రానికి చెందిన ఇద్దరు కేంద్ర మంత్రులు, ఎంపీలు స్పందించకపోవడాన్ని తీవ్రంగా తప్పుబడుతున్నారు. ఈ వ్యాఖ్యలపై ప్రధాని మోడీతో పాటు తేజస్వీ సూర్య, రాష్ట్రానికి చెందిన మంత్రులు, బీజేపీ ఎంపీలు రాష్ట్ర ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు.

# ఆర్థిక వృద్ధిపై దృష్టి పెట్టండి

**మొదటి పేజీ తరువాయి**

సంవత్సరంలో పథకాలకు నిధుల ఇబ్బందులు రాకుండా చూసుకోవాలన్నారు.

రాష్ట్ర స్థూల ఉత్పత్తి లక్ష్యాలను సాధించేందుకు లక్ష్యాలను, ప్రణాళికలను నిర్దేశించుకోవాలని సిఎం సూచించారు. అలాగే స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రణాళికల ద్వారా ఉత్పాదకత సాధించేందుకు ప్రయత్నించాలని నిర్దేశించారు. 15 శాతం వృద్ధి రేటును సాధించేందుకు క్షేత్రస్థాయి వరకు ప్రణాళికలు అమలు చేయాలన్నారు. రాష్ట్రంలో నీరు, విద్యుత్ వంటి వనరులను పరిశ్రమల స్థాపన, వ్యవసాయం సమకూరుస్తున్నామని, ఈ నేపథ్యంలోనే ఉత్పిత్తి పెంచేలా చూడాల్సిన అవసరం ఉందని సూచించారు. ఆర్థికంగా ఇబ్బందులున్నా విద్యుత్ ఛార్జీలను పెంచలేదని, పైగా గత ప్రభుత్వ హయాంలో బకాయిలు రూ.4,600 కోట్లను కూడా ఇప్పుడు చెల్లిస్తున్నామని గుర్తు చేశారు.

ఆదాయార్జన శాఖలు తమకు నిర్దేశించిన ఆదాయ లక్ష్యాలను పూర్తిగా సాధించాలని సిఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఆయా శాఖల్లో గత ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించుకున్న లక్ష్యాలు, చివరకు వచ్చిన ఆదాయంపైనా అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే కేంద్రం నుంచి ఎంత రావాలి, ఎంత వచ్చిందన్నది కూడా ఆరా తీశారు. కొత్త సంవత్సరంలో కూడా ఆదాయ లక్ష్యాలను సాధించాలని, అయితే ప్రజలపై ఒత్తిడి, భారం లేకుండా చూడాలని సూచించారు. రాష్ట్రంలో ప్రాధాన్యతా ప్రాజెక్టులకు నిధుల కొరత లేకుండా చూడాలని నిర్దేశించారు. సంక్షేమ కేలండర్కు అనుగుణంగా పథకాలను అమలు చేయాల్సి ఉంటుందని, వాటికి కూడా నిధుల కొరత రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర విభజన చట్టం మేరకు రాష్ట్రానికి రావాల్సిన నిధులను పూర్తిగా తెప్పించుకునేందుకు ఇప్పటి నుంచే అధికారులు ప్రయత్నాలు చేయాలన్నారు. అన్న క్యాంటీన్లు ద్వారా పేదలకు కడుపునిండా అన్నం పెడుతున్నామని, వాటికి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమీక్షలో ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్, ఆర్థికశాఖ ముఖ్యకార్యదర్శి పీయూష్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# డీలిమిటేషన్‌తో దక్షిణాదికి అన్యాయం జరగదు

**మొదటి పేజీ తరువాయి**

ఉపయోపడుతుందన్నారు. మనం తీసుకోబోయే నిర్ణయాన్ని మహిళలు వీక్షిస్తున్నారని, మన ఉద్దేశాలను కూడా గమనిస్తున్నారన్నారు. మహిళా రిజర్వేషన్ పక్రియను మరింత ఆలస్యం చేయవద్దు అన్నారు. రాజ్యాంగ సవరణ బిల్లులతో ఏ రాష్ట్రాకి అన్యాయం జరగదు అని, ఎవర్నీ వివక్షపూరితంగా చూడబోమన్నారు. అలాగే దక్షిణాదికి అన్యాయం అంటున్న వాదనలో కూడా వాస్తవం లేదన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు విషయంలో తనకు క్రెడిట్ అవసరం లేదని మోదీ అన్నారు. ఒకవేళ బిల్లు పాసైన తర్వాత.. ఎవరైనా కావాలంటే వారి పేరు, ఫోటో మీద ఫుల్ పేజీ యాడ్ ఇవ్వనున్నట్లు చెప్పారు. మహిళా రిజర్వేషన్ బిల్లును అందరి అచీవ్‌మెంట్‌గా చూడాలన్నారు. ఇది ఏ ఒక్క వ్యక్తి, లేదా రాజకీయ పార్టీకి చెందిన సక్సెస్ కాదన్నారు. కానీ ఒకవేళ మూడు దశాబ్దాల తర్వాత కూడా ఈ సంస్కరణ చేపట్టకపోతే, అప్పుడు ఆ లబ్ది ఏ పార్టీకి దక్కదని అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకించేవారు భవిష్యత్తులో భారీ మూల్యం చెల్లించుకుంటారన్నారు. డీలిమిటేషన్ అంశంలో గ్యారెంటీ ఇవ్వనున్నట్లు ప్రధాని తెలిపారు. గ్యారెంటీ, ప్రామిస్ పదాలు వాడమంటే వాడుతానని, ఒకవేళ తమిళంలో దీనికి తగిన పదం ఏదైనా ఉందంటే దాన్ని కూడా చెబుతానని, మన ఉద్దేశం స్వచ్ఛమైందైతే, అప్పుడు పదాలతో ఆడాల్సిన అవసరం ఉండదని ఆయన అన్నారు. దేశ చరిత్రలో ఇదో కీలక ఘట్టమని ఈ సందర్భంగా మోదీ వ్యాఖ్యానించారు. కాలానుగుణంగా మనం కూడా మారాలన్నారు. వాస్తవానికి ఈ బిల్లును 30 ఏళ్ల క్రితమే ఆమోదించాల్సిందని చెప్పుకొచ్చిన ఆయన.. ఇది దేశ చరిత్రలోనే గొప్ప బిల్లు అని అభిప్రాయపడ్డారు.

ఈ బిల్లును ఆమోదించడం ప్రస్తుత పార్లమెంట్‌కు ఓ కీలక సువర్ణావకాశమని ఈ సందర్భంగా మోదీ పేర్కొన్నారు. 'దేశానికి సరికొత్త దిశను సూచించే ప్రయత్నం చేస్తున్నాం. దేశంలోని సగం జనాభాకు అధికారం ఇవ్వడం అద్భుత ఘట్టం. వికసిత్ భారత్ అంటే మౌలిక వసతుల కల్పనే కాదు.. మహిళలకు అధికారం ఇవ్వడం కూడా. వికసిత్ భారత్‌లో మహిళల భాగస్వామ్యమే లక్ష్యం. మహిళలకు అధికారమిస్తే దేశానికి సరికొత్త మార్గం చూపిస్తారు. మహిళలకు నిర్ణయాధికారం ఇవ్వడమే మా లక్ష్యం. ఇందులో ఎలాంటి రాజకీయ ప్రయోజనాలు లేవు. ఈ విషయంలో విపక్షాలను మహిళలు ఎప్పటికీ క్షమించరు' అని ప్రధాని చెప్పుకొచ్చారు. పంచాయతీల్లో రిజర్వేషన్లకు అందరూ అంగీకరించారు. లోక్‌సభలో మాత్రం బిల్లును అడ్డుకుంటున్నారు. ఈ బిల్లుకు మద్దతిచ్చే రాజకీయ పార్టీలకే మనుగడ ఉంటుంది. 30 ఏళ్లలో ఇదే అంశం రుజువైంది. మహిళల్లో రాజకీయ చైతన్యం పెరిగింది. అత్యున్నత చట్టసభల్లోనూ భాగస్వామ్యం కోరుతున్నారు. చీపురు పనికాదు.. పార్లమెంట్‌లో సీట్లు అడుగుతున్నారు. ఇప్పుడు బిల్లును వ్యతిరేకించిన వారిని మహిళలే శిక్షిస్తారు' అని మోదీ పేర్కొన్నారు. ప్రస్తుతానికి 33 శాతం రిజర్వేషన్లు అమలుచేయని వ్వండని.. ఆ తర్వాత ఓబీసీ, ఇతర వర్గాల కోటాపై ఆలోచిద్దామని పార్లమెంట్ వేదికగా మోదీ కోరారు. 'పార్లమెంట్‌పై నాకు నమ్మకం ఉంది. అత్యంత వెనుకబడిన వర్గానికి చెందిన నాకు ప్రధాని పదవి దక్కింది. తప్పకుండా ఓబీసీలకు న్యాయం చేస్తాం. మహిళా రిజర్వేషన్‌కు రాజకీయ రంగు పులమొద్దు. ఈ బిల్లు రాజకీయ పార్టీల కోసం కాదు.. మహిళల కోసమే అంటూ.. రిజర్వేషన్లు మహిళల హక్కు. 2029లో రిజర్వేషన్లు అమలు చేయకపోతే మహిళలకు అన్యాయం జరిగినట్టవుతుంది. వికసిత్ భారత్ సాధనలో మహిళలదే కీలక పాత్ర. ఇప్పటికైనా మహిళా రిజర్వేషన్ ఆలస్యం కాకూడదు. దీనికి అన్ని పార్టీలు మద్దతు ఇవ్వాలి' అని ప్రధాని పిలుపునిచ్చారు. 'దేశమంతా ఒక్కటే.. ప్రాంతీయ భేదాలు ఉండకూడదు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు అన్ని ప్రాంతాలూ సమానమే. ఉత్తర భారతం, దక్షిణ భారతం అనే తేడా మాకు లేదు. చిన్న రాష్ట్రాలకు ఎలాంటి అన్యాయం జరగదు. దేశాన్ని ముక్కలు చేసే అధికారం మనకు లేదు. మహిళా రిజర్వేషన్ బిల్లుపై నాకు ఎలాంటి క్రెడిట్ అవసరం లేదు. అన్ని పార్టీలకు ధన్యవాదాలు తెలుపుతూ శుక్రవారం ప్రకటన చేస్తా. నా స్వార్థం కోసం బిల్లు అంటూ తప్పుడు ప్రచారం చేయవద్దు' అని మోదీ తన ప్రసంగంలో వివరించారు. ఈ బిల్లులతో దేశానికి సరికొత్త దశ, దిశను ఇస్తున్నాం. వికసిత్ భారత్ అంటే రోడ్లు, రైళ్లు, మౌలిక సదుపాయాలు మాత్రమే కాదు. మహిళల స్వావలంబన కూడా ఉంటేనే అది సంపూర్ణ వికసిత్ భారత్ అవుతుంది. దేశ రాజకీయాల్లో, వికసిత్ భారత్ సాధనలో మహిళల పాత్ర కీలకం. మహిళలకు అవకాశమిస్తే దేశానికి సరికొత్త మార్గం చూపిస్తారు. రాజకీయాల్లో తమ శక్తిని చాటేందుకు మహిళలు సిద్ధంగా ఉన్నారు. ఎవరికైనా అవకాశమిస్తేనే కదా.. వారి సామర్థ్యం తెలుస్తుంది. రాజకీయాల్లో సామర్థ్యం, అనుభవం ఉన్న మహిళలు పుష్కలంగా ఉన్నారు. దేశ ప్రగతిలో మహిళలకూ భాగస్వామ్యం కల్పించాల్సిందే. చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు.. మహిళలకు మనం ఇస్తున్న కానుక కాదు. అది వారి హక్కు అని మోదీ వ్యాఖ్యానించారు. 2024 ఎన్నికల్లో వీటిని అమలు చేద్దామని మేం ప్రయత్నించినా సాధ్యం కాలేదు. 2029 ఎన్నికల్లోనూ రిజర్వేషన్లు ఇవ్వకపోతే మహిళలకు అన్యాయం చేసినట్లేనని అన్నారు. బిల్లును తీసుకురాగానే కొందరు విభజన రాజకీయాలు చేస్తున్నారు. ఉత్తరాది, దక్షిణాది అంటూ మాట్లాడుతున్నారు. అలాంటి వారిని ప్రజలు ఇప్పటికే దూరం పెట్టారు. డీలిమిటేషన్ వల్ల దక్షిణాది రాష్ట్రాలకు ఎలాంటి నష్టం జరగదు. చిన్న రాష్ట్రం, పెద్ద రాష్ట్రం, ఉత్తరాది, దక్షిణాది అనే భేదభావం మాకు లేదు. ఏ ప్రాంతానికీ అన్యాయం జరగదని హామీ ఇస్తున్నాం అని మోదీ స్పష్టం చేశారు.

# కర్నూలు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం..

**మొదటి పేజీ తరువాయి**

కర్ణాటక రాష్ట్రం చిక్కమంగళూరు జిల్లా తరికెరె తాలూకా ఉదయపుర గ్రామానికి చెందిన సుమారు 21 మంది మంత్రాలయం రాఘవేంద్రస్వామి దర్శనానికి బొలెరో వాహనంలో వస్తున్నారు. వీరి వాహనాన్ని మంత్రాలయం నుండి ఎమ్మిగనూరు వైపు వెళ్తున్న ఫ్లైయాష్ లారీ (రెడీ మిక్స్ ట్యాంకర్) బలంగా ఢకొఏంది. దీంతో, బొలెరో బోల్తా పడి ఆ వాహనంలోని ఐదుగురు అక్కడికక్కడే మృతి చెందారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరో ముగ్గురు మరణించారు. మృతుల్లో కుమార్ (60), దీపిక వీణ (35), సునీల్ (40), బెల్లి (3), పుట్టమ్మ (60), మీనాక్షి (50), తాయమ్మ అలియాస్ యశోద (60), లోలాక్షి (55) ఉన్నారు. తీవ్రంగా గాయపడిన మరో 13 మంది ప్రస్తుతం కర్నూలు ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. సంఘటనా స్థలాన్ని కర్నూలు జిల్లా ఎస్పి విక్రాంత్ పాటిల్ సందర్శించారు. ప్రమాదానికి



కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ ఘటన తనను తీవ్రంగా కలిచి వేసిందని చెప్పారు. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. సిఐ ఎం.దస్తగిరిబాబు, ఎస్ఐ మల్లికార్జున తమ సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మల్లికార్జున తెలిపారు.

**మోడీ దిగ్భ్రాంతి- మృతుల కుటుంబాలకు, గాయపడిన వారికి పరిహారం ప్రకటన**

ఈ ప్రమాద ఘటనపై ప్రధాని మోడీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ.2 లక్షలు, క్షతగాత్రులకు రూ.50 వేలు చొప్పున నష్టపరిహారాన్ని ప్రకటించారు. ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి నుంచి ఈ మొత్తాన్ని అందజేయనున్నట్లు తెలిపారు. ఈ మేరకు తన ఎక్స్ ఖాతాలో పేర్కొన్నారు.

**బాధితులకు మెరుగైన వైద్యమందించాలి : మంత్రి టిజి భరత్**

రోడ్డు ప్రమాద బాధితులకు మెరుగైన వైద్య సేవలందించాలని వైద్యులను టిజి భరత్ గుప్తా ఆదేశించారు. కర్నూలు జిజిహెచ్‌లో చికిత్స పొందుతున్న రోడ్డు ప్రమాద బాధితులను ఆయన పరామర్శించారు. మంత్రాలయం జాతీయ రహదారిపై బ్లాక్ స్పాట్స్ గుర్తించి ముమ్మందు ఈ తరహా ప్రమాదాలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకుంటామన్నారు.

## ఇజ్రాయెల్-లెబనాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది: ట్రంప్

**ఏప్రిల్ 16, (రిపబ్లిక్ న్యూస్):**

మధ్యప్రాచ్యంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇజ్రాయెల్, లెబనాన్ మధ్య 10 రోజుల పాటు కాల్పుల విరమణ (సీజ్‌ఫైర్) ఒప్పందం కుదిరినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఈ ఒప్పందం గురువారం సాయంత్రం 5 గంటల (అమెరికా కాలమానం ప్రకారం) నుంచి అమల్లోకి వస్తుందని ఆయన తెలిపారు. ఈ మేరకు తన ట్రూత్ సోషల్ ఖాతాలో పోస్ట్ చేశారు. "లెబనాన్ అధ్యక్షుడు జోసెఫ్ అవున్, ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో నేను అద్భుతమైన సంభాషణలు జరిపాను. ఇరు దేశాల మధ్య శాంతి కోసం 10 రోజుల కాల్పుల విరమణకు వారు అంగీకరించారు" అని ట్రంప్ వివరించారు. ప్రపంచవ్యాప్తంగా తాను పరిష్కరించిన పదో యుద్ధం ఇదని ట్రంప్ పేర్కొన్నారు. "ఇప్పటికే 9 యుద్ధాలను పరిష్కరించడం గౌరవంగా భావిస్తున్నా. ఇది నా పదో యుద్ధం. కాబట్టి దీన్ని పూర్తి చేద్దాం" అని ఆయన వ్యాఖ్యానించారు. ఇటీవల ఇజ్రాయెల్, హెజ్‌బొల్లా ఉగ్రవాద సంస్థ మధ్య తిరిగి ఘర్షణలు మొదలైన సంగతి తెలిసిందే. ఈ యుద్ధంలో 2,000 మందికి పైగా మరణించగా, లెబనాన్‌లో లక్షలాది మంది నిరాశ్రయులయ్యారు. ఈ నేపథ్యంలో, 34 ఏళ్ల తర్వాత తొలిసారిగా ఇజ్రాయెల్, లెబనాన్ అధికారులు వాషింగ్టన్‌లో నేరుగా సమావేశమై చర్చలు జరిపారు. 1983 తర్వాత ఇరు దేశాల మధ్య జరిగిన అర్థవంతమైన చర్చలు ఇవేనని ట్రంప్ తెలిపారు.

ఇజ్రాయెల్, లెబనాన్ రెండు దేశాలూ శాంతిని కోరుకుంటున్నాయని, ఈ సమస్య త్వరగా పరిష్కారమవుతుందని తనకు నమ్మకం ఉందని ట్రంప్ అన్నారు. శాంతి చర్చల కోసం ఇరు దేశాల నేతలను ఆహ్వానించినట్లు తెలిపారు. ఈ చర్చల్లో ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, విదేశాంగ మంత్రి మార్కో రూబియో పాలుపంచుకుంటారని పేర్కొన్నారు. ఈ కాల్పుల విరమణ మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలను తగ్గించడానికి దోహదపడుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# ఏపీకి 38, తెలంగాణకు 26

### డీలిమిటేషన్‌పై అమిత్ షా కీలక ప్రకటన

### లోక్‌సభ స్థానాల పునర్విభజనపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా హామీ

**ఏప్రిల్ 16, (రిపబ్లిక్ న్యూస్):**

లోక్‌సభ స్థానాల పునర్విభజన (డీలిమిటేషన్) ప్రక్రియపై దక్షిణాది రాష్ట్రాలు వ్యక్తం చేస్తున్న ఆందోళనలపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా గురువారం లోక్‌సభలో కీలక ప్రకటన చేశారు. డీలిమిటేషన్ తర్వాత దక్షిణాది రాష్ట్రాల లోక్‌సభ సీట్లు తగ్గవని, పైగా సంఖ్యాపరంగా, నిష్పత్తి పరంగా కూడా పెరుగుతాయని ఆయన స్పష్టం చేశారు. ఈ ప్రక్రియ పూర్తయ్యాక ఆంధ్రప్రదేశ్‌లో లోక్‌సభ స్థానాలు 25 నుంచి 38కి, తెలంగాణలో 17 నుంచి 26కి పెరుగుతాయని నిర్దిష్ట లెక్కలతో సహా వివరించారు. మహిళా రిజర్వేషన్ల అమలుకు సంబంధించిన రాజ్యాంగ (131వ సవరణ) బిల్లు, డీలిమిటేషన్ బిల్లుపై జరిగిన చర్చ సందర్భంగా అమిత్ షా మాట్లాడారు. లోక్‌సభ మొత్తం సీట్ల సంఖ్యను పెంచిన తర్వాత దక్షిణాది రాష్ట్రాల సీట్లు కూడా పెరుగుతాయని తెలిపారు. కర్ణాటకలో 28 నుంచి 42కి, తమిళనాడులో 39 నుంచి 59కి, కేరళలో 20 నుంచి 30కి సీట్లు పెరుగుతాయన్నారు. ప్రస్తుతం 543 సీట్లున్న లోక్‌సభలో ఐదు దక్షిణాది రాష్ట్రాలకు 129 స్థానాలు (23.76 శాతం) ఉండగా, సభ విస్తరణ తర్వాత 195 స్థానాలకు (సుమారు 23.97 శాతం) పెరుగుతాయని పేర్కొన్నారు. ప్రతిపక్షాలు ఈ అంశంపై ప్రజల్లో అనవసర భయాలు సృష్టిస్తూ తప్పుడు ప్రచారం చేస్తున్నాయని ఆయన విమర్శించారు. లోక్‌సభ సీట్ల సంఖ్యను దాదాపు 816 నుంచి 850కి పెంచి, మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కేంద్రం భావిస్తోంది. అయితే, జనాభా ప్రాతిపదికన సీట్ల పునర్విభజన చేపడితే, జనాభా నియంత్రణను సమర్థంగా అమలు చేసిన తమకు అన్యాయం జరుగుతుందని దక్షిణాది రాష్ట్రాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. దీనివల్ల పార్లమెంటులో తమ ప్రాతినిధ్యం, ప్రాధాన్యత తగ్గుతుందని వాదిస్తున్నాయి. ఈ అంశంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. దక్షిణాది రాష్ట్రాలన్నీ ఏకతాటిపైకి రావాలని, జనాభాతో పాటు రాష్ట్రాల స్థూల దేశీయోత్పత్తి (జీఎస్డీపీ) వంటి ఆర్థిక సూచికలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. మరోవైపు, ఈ బిల్లును ప్రస్తుత రూపంలో ఆమోదిస్తే సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ తెలిపారు. మాజీ కేంద్ర మంత్రి పి. చిదంబరం మాట్లాడుతూ, తొలుత సీట్లు పెరిగినట్లు కనిపించినా, భవిష్యత్తులో జరిగే డీలిమిటేషన్ ప్రక్రియలో దక్షిణాది రాష్ట్రాల వాటా తగ్గే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ప్రస్తుతానికి ఏ రాష్ట్రానికీ నష్టం జరగదని, అన్ని రాష్ట్రాల సీట్లు పెరుగుతాయని కేంద్ర ప్రభుత్వం చెబుతోంది. ఈ చర్చల నేపథ్యంలో, దక్షిణాది రాష్ట్రాల ప్రయోజనాలను కాపాడేందుకు కేంద్రం ఎలాంటి చర్యలు తీసుకుంటుందనే విషయంపై ఉత్కంఠ నెలకొంది.

# దేశవ్యాప్తంగా మండుటెండలు

**మొదటి పేజీ తరువాయి**

ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. ఢిల్లీ, పంజాబ్, హర్యానా, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, గుజరాత్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో 46 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. వడగాల్పుల కారణంగా జనం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రానున్న రోజుల్లో ఎండలు మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఎండలు దంచికొడుతున్న నేపథ్యంలో కేంద్ర ఆరోగ్య శాఖ ప్రజలకు కీలక సూచనలు చేసింది. వడదెబ్బలు తగిలే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజలు అత్యంత జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించింది. ఈ మేరకు కేంద్ర ఆరోగ్య శాఖ గురువారం ఎక్స్ ఖాతాలో ఓ పోస్టు పెట్టింది. ఆ పోస్టులో.. 'ప్రపంచ వ్యాప్తంగా ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో వడగాడ్పులు తీవ్రతరం అవుతున్నాయి. వడదెబ్బల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండండి. వీలైనంత ఎక్కువ నీళ్లు తాగండి. ఎండలు ఎక్కువగా ఉన్న సమయంలో కష్టమైన పనులు చేయకండి. లైట్ కలర్ దుస్తులు ధరించండి. తరచుగా విశ్రాంతి తీసుకుంటూ ఉండండి. వడదెబ్బ తగిలితే .. వెంటనే ఆ వ్యక్తిని చల్లని ప్రదేశానికి తరలించండి. నేలపై పడుకోబెట్టండి. నీళ్లలో తడిపిన బట్టను కప్పండి. చల్లని నీళ్లు తాగించండి. నీటి శాతం ఎక్కువగా ఉన్న ఆహారాపదార్థాలను అతడికి తినిపించండి' అని సూచించింది. ఏప్రిల్ 20వ తేదీ వరకు తెలంగాణ, రాయలసీమ, మధ్య మహారాష్ట్ర, మరాఠ్వాడా, ఉత్తర కర్ణాటక, మధ్య ప్రదేశ్, విదర్భ, ఒడిశా, జార్ఖండ్, వెస్ట్ రాజస్థాన్‌లలో అత్యంత తీవ్రంగా వడగాడ్పులు వీస్తాయని భారత వాతావరణ శాఖ తెలిపింది. కేరళ, తమిళనాడు, గుజరాత్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని సముద్ర తీర ప్రాంతాల్లో వేడి, పొడి వాతావరణ పరిస్థితులు ఉంటాయని వెల్లడించింది.

# హంద్రీ-నీవా ప్రధాన కాలువ ద్వారా పంట పొలాలకు పిల్ల కాలువలు ఏర్పాటు చేయాలి

**చివరి ఆయకట్టు దాకా హంద్రీ-నీవా ద్వారా సాగునీరు అందించాలి.**

**రైతాంగానికి సాగునీరు - ప్రజలకు తాగునీరు సాధనకై దేవనకొండలో రైతులతో కలిసి భారీ దీక్ష...**







**దేవనకొండ ఏప్రిల్ 16 ( ప్రజా రిపబ్లిక్):-**

దేవనకొండ:- పందికోన రిజర్వాయర్ పదు నాలుగు సంవత్సరాలు అవుతున్న ఇప్పటికీ దాని పూర్తి లక్ష్యం నెరవేరలేదని రాయలసీమ సాగునీటి సమితి అధ్యక్షులు బొజ్జ దశరథ రామిరెడ్డి, కర్నూలు జిల్లా జలసాధన సమితి కన్వీనర్ శేషాద్రి రెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే. మద్దిలేటి శెట్టి సిపిఎం జిల్లా నాయకులు బి. వీరశేఖర్ లు ఆరోపించారు. గురువారం దేవనకొండ బస్టాండ్ ప్రాంతంలో కర్నూలు జిల్లా జల సాధన సమితి ఆధ్వర్యంలో పందికోన రిజర్వాయర్ కుడి, ఎడమ కాలువ సాధన సమితి అధ్యక్షులు కాశీనాథ్ యాదవ్ అధ్యక్షతన సాగునీటి సాధన దీక్ష చేపట్టడం జరిగినది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... పంట పొలాలకు పిల్ల కాలువలు పంట కాలంలో నిర్మాణం చేపట్టమని కర్నూలు జిల్లా జల సాధన సమితి గత కొన్ని సంవత్సరాలుగా అనేక కార్యక్రమాలు చేస్తూ వస్తోందన్నారు. దీనిలో భాగంగానే గతంలో పత్తికొండలో పెద్ద ఎత్తున రైతులతో ధర్నా చేయడం జరిగిందన్నారు. ఆ తర్వాత మన ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామకృష్ణుడు గారు హంద్రీ-నీవా పనులు పరిశీలనకు వచ్చినప్పుడు, పంట కాలువల నిర్మాణం గురించి ఆయనకు విన్న వించడం జరిగిందన్నారు. అంతేకాకుండా గత సంవత్సరం 25 గ్రామాలు పైగా పర్యటించి రైతుల నీళ్ల కష్టాలు గూర్చి వారి ద్వారానే అనేక వీడియోలు తీయించి పై అధికారులకు పంపడం జరిగిందన్నారు. అయినా ఈ విషయంలో ప్రభుత్వాలకు ఎలాంటి చలనం లేకపోవడం ఆశ్చర్యం వేస్తుందన్నారు. ఇరిగేషన్ అధికారులు సమస్య తీవ్రతను గుర్తించి ప్రతి సంవత్సరము రివైజ్డ్ ఎస్టిమేట్స్ పంపుతూ వస్తున్న కూడా ఇప్పటికీ ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదన్నారు. అందుకే ఈరోజు కర్నూలు జిల్లా జలసాధన సమితి ఆధ్వర్యంలో దేవనకొండ, గోనెగండ్ల, పత్తికొండ ఆస్పరి మండలాల రైతులతో పెద్ద ఎత్తున ఈ దీక్షా శిబిరం ఏర్పాటు చేసి రైతాంగ సాగునీటి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకొస్తున్నామన్నారు. ప్రభుత్వం తమ ప్రాధాన్యతల ప్రకారం ఎన్నో చోట్ల ఎన్నో వేల కోట్లు ఖర్చు పెడుతున్నప్పటికీ ఇలాంటి చిన్న, చిన్న కాలువ పనులకు డబ్బులు విదల్చకుండా రైతులను నరకయాతనకు గురిచేస్తోందన్నారు. ఇది ఎంతవరకు సబబు అని ప్రభుత్వం గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. అందుకే రైతులు తమ గోడు వెల్ల బోసుకోవడానికి అనేక గ్రామాల నుంచి పెద్ద ఎత్తున తండోపతండాలుగా తరలివచ్చారన్నారు. ఈ దీక్ష శిబిరానికి ముఖ్యఅతిథిగా రాయలసీమ సాగునీటి సమితి అధ్యక్షులు శ్రీ బొజ్జ దశరథరామిరెడ్డి గారు విచ్చేసి తమ అమూల్య సందేశాన్ని రైతు సోదరులకు అందించారు. ఆతర్వాత ఆదోని రీజియన్ జలసాధన సమితి కన్వీనర్ శ్రీ కె. వెంకటరెడ్డి మాట్లాడుతూ.. ఈ సమస్య పరిష్కారం అయ్యేంతవరకు ఈ ప్రాంత రైతులు అనేక ఐక్య ఉద్యమాలు చేపట్టి తమ వాని వినిపిస్తారని ఎంత కష్టమైనా ఉద్యమాలు చేయడానికి వెనుకాడరని తద్వారా ఈ ప్రాంత సాగునీటి సమస్యలు తీరడానికి ఎల్లవేళలా శ్రమిస్తుంటామని మాట్లాడారు.

**మా డిమాండ్లు:** 1) కుడి కాలువ ఆయకట్టు కింద ఉన్న 50,000 ఎకరాలకు పైగా ఉన్న పొలాలకు పంట కాలువలు నిర్మించి నీళ్లు అందించాలి. 2) కర్నూలు బళ్లారి రోడ్డు మార్గంలో కరివేముల కప్పట్రాళ్ల మధ్య నీళ్లు ఒకవైపు నుంచి మరోవైపుకు వెళ్లడానికి కల్వర్టు నిర్మించాలి. 3) తెర్నేకల్లు-పాలకుర్తి మధ్యలో చాలా సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న ప్రధాన కాలువ నిర్మాణం పనులు చేపట్టాలి. 4) గోనెగండ్ల మండలంలోని ఆయకట్టు గ్రామాలన్నిటికి పిల్ల కాలవలు పంట కాలవలు నిర్మించి వెంటనే నీళ్లు విడుదల చేయాలి. 5) పందికోన రిజర్వాయర్ అవుట్లెట్ కన్నా ఇనెలేట్ చాలా చిన్నగా ఉంది. దాని సామర్థ్యాన్ని పెంచి రిజర్వాయర్లో పూర్తి నీటిమట్టం నిర్వహించడానికి తగిన పనులు చేపట్టాలని పేర్కొన్నారు. ఈ దీక్షా శిబిరంలో తెర్నేకల్ సర్పంచ్ శ్రీ అరుణ్ కుమార్, అలారుదిన్నె నారాయణ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, కర్నూలు నుంచి రామకృష్ణారెడ్డి,శేఖర్ రెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి ఎం.నరసరావు సిపిఎం జిల్లా నాయకులు బజారి, సిపిఐ నాయకులు శేఖర్, కృష్ణ, శ్రీనివాసులు,నాగేంద్ర ఇంకా అనేక గ్రామాల నుంచి మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ జడ్పిటిసిలు పెద్ద ఎత్తున పాల్గొని తమ సంఘీభావాన్ని ప్రకటించారని తెలిపారు. ఇలాంటి ఉద్యమాలు మరెన్ని చేపట్టాలని సమస్యలకు పరిష్కారం వచ్చేంతవరకు అహర్నిశలు కృషి చేయాలని ఉద్ఘాటించారు. ఈ మహత్తర ఉద్యమానికి పత్రికా విలేకరులు మీడియా మిత్రులు , ఇతర ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు రాజకీయాలకతీతంగా అందరూ తమ పూర్తి మద్దతు అందించాలని జలసాధన సమితి నాయకులు విన్నవించారు.

# వంటగ్యాస్ సరఫరాలో తీవ్ర వైఫల్యం

**: కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలపై కాంగ్రెస్ విమర్శలు**

**గ్యాస్ కొరతతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన**

**బ్లాక్ మార్కెట్ ఆరోపణలు,**

**తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్**




**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 16)**

ప్రజలకు అత్యవసరమైన వంటగ్యాస్ సరఫరాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయని కర్నూలు జిల్లా ఓబీసీ సెల్ చైర్మన్ డి.వి. సాంబశివుడు, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షుడు బి. బతుకన్న తీవ్రంగా విమర్శించారు. గురువారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం కళా వెంకట్రావు భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సాంబశివుడు మాట్లాడుతూ రాష్ట్రంలో గ్యాస్ సరఫరా పరిస్థితి రోజురోజుకూ దిగజారుతోందని, ప్రజలు సిలిండర్ కోసం 20 నుంచి 30 రోజులు ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. గ్యాస్ ఏజెన్సీలు సరఫరాను సక్రమంగా నిర్వహించకుండా బ్లాక్ మార్కెట్కు తరలిస్తున్నాయని ఆరోపించారు.

సింగిల్ సిలిండర్పై ఆధారపడే సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొంటూ, ప్రజా ప్రతినిధులు సమస్యలపై స్పందించడం లేదని ప్రశ్నించారు. రైతులకు ఎరువులు అందకపోవడం, అభివృద్ధి పనులు నిలిచిపోవడం వంటి అంశాలపై కూడా అసంతృప్తి వ్యక్తం చేశారు.

అనంతరం బతుకన్న మాట్లాడుతూ దేశవ్యాప్తంగా గ్యాస్ కొరత తీవ్రంగా ఉందని, దీనికి కేంద్ర ప్రభుత్వ విధానాలే కారణమని ఆరోపించారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో విఫలమైన ప్రభుత్వం వివిధ అంశాలపై ప్రజలను మళ్లించే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. ప్రజల సంక్షేమం అంటే ఇచ్చిన హామీలను అమలు చేయడమేనని, గ్యాస్ సరఫరా సమస్యను వెంటనే పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ తరఫున వారు డిమాండ్ చేశారు.

# దేశ రాజకీయాల్లో మహిళా బిల్లు చరిత్రాత్మకం

**మహిళా బిల్లుపై ఎమ్మెల్యే పరిటాల సునీత హర్షం -ఆత్మీయ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే సునీత**

**తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రులు నిర్మల సీతారామన్, పెమ్మసాని, రామ్మోహన్ నాయుడుతో భేటీ**








**అనంతపురం ప్రతినిధి, ఏప్రిల్ 16, (రిపబ్లిక్ న్యూస్):**

పార్లమెంట్ లో మహిళా నారీ శక్తి వందన్ అధినియం బిల్లు ప్రవేశపెట్టడం.. దేశంలో యావత్ మహిళా లోకం గర్వించే రోజుగా నిలిచిపోతుందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అభివర్ణించారు. మహిళలకు చట్టసభల్లో 33శాతం రిజర్వేషన్ కల్పిస్తూ పార్లమెంట్ లో బిల్లు ప్రవేశ పెడుతున్న నేపథ్యంలో ఆమె సహచర మహిళా ప్రజాప్రతినిధులతో కలిసి ఢిల్లీకి వెళ్లారు. ఇందులో భాగంగానే గురువారం ఉదయం ఢిల్లీలోని ఎంపీ లావు కృష్ణదేవరాయలు నివాసంలో అల్పాహారం విందుకు హాజరయ్యారు. ఆ తర్వాత పార్లమెంట్ ఆవరణంలో ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ తో భేటీ అయ్యారు. మంత్రి సీతారామన్ అందరినీ ఎంతో ఆప్యాయంగా పలకరించారు. మహిళా బిల్లు ప్రవేశపెట్టిన నేపథ్యంలో తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కూడా ఎమ్మెల్యే పరిటాల సునీత సహచర ప్రజాప్రతినిధులతో కలిశారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే సునీతను ఆప్యాయంగా పలకరిస్తూ కుటుంబ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత సాయంత్రం మంత్రి పెమ్మసాని నివాసంలో జరిగిన అల్పాహార విందులో పాల్గొన్నారు. అనంతరం కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు నివాసానికి వెళ్లారు. అక్కడ ఎంపీలు, ఎమ్మెల్యేలతో కలిసి ఆత్మీయ విందులో పాల్గొన్నారు.


**మహిళలకు కూడా చట్టసభల్లో ప్రాధాన్యం ఉండాలి**

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా బిల్లు ప్రవేశపెట్టడం తమ కళ్లారా చేసే అవకాశం రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ చారిత్రక ఘట్టానికి మేము కూడా సాక్షులు అవుతుండడం గర్వంగా ఉందన్నారు. ఈ అవకాశం కల్పించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేకంగా ఆమె కృతజ్ఞతలు తెలిపారు. మహిళలు ఇప్పటికే అన్ని రంగాల్లోనూ రాణిస్తున్నారని.. అయితే రాజకీయాల్లో ఇంకా వారికి సముచితమైన స్థానం దక్కడం లేదు. జనాభా ప్రకారం మహిళలకు కూడా చట్టసభల్లో ప్రాధాన్యం ఉండాలన్నారు. ఏపీలో మహిళలను ప్రోత్సహించే విధంగా అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నారన్నారు. అసెంబ్లీలో కూడా మిగిలిన పార్టీల కంటే ఎక్కువ స్థానాలు ముఖ్యమంత్రి చంద్రబాబు కేటాయిస్తున్నారన్నారు. ఇప్పుడు 33శాతం అన్నది చట్టంగా మారితే.. మహిళా లోకం సంతోషిస్తుందన్నారు. రాజకీయంగా వారికి మరిన్ని అవకాశాలు ఇచ్చినట్టు అవుతుందన్నారు. ప్రస్తుతం పార్లమెంట్ లో ఈ బిల్లు పాస్ కావాలని ఆమె ఆకాంక్షించారు. మిగిలిన పార్టీలు దీనిని రాజకీయంగా చూడకుండా మద్దతివ్వాలని ఎమ్మెల్యే సునీత విజ్ఞప్తి చేశారు.

## టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎంపికైన నంద్యాల ఎంపీ బైరెడ్డి.శబరమ్మకు శుభాకాంక్షలు తెలియజేసిన సోషల్ వర్కర్ నవీన్ కుమార్ గౌడ్.







**పాములపాడు ఏప్రిల్ 16 రిపబ్లిక్ న్యూస్:-** నూతనంగా తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి గా నియమితులైన నంద్యాల ఎం.పీ-డాక్టర్ బైరెడ్డి శబరమ్మ కి, సమాజ సేవకుడు నవీన్ కుమార్ గౌడ్ హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పాములపాడు మండలంలోని, లింగాల గ్రామంలో గ్రామస్తుల మధ్యన భారీ కేక్ ను కటింగ్ చేసి, ఒకరికి ఒకరు తినిపించుకొని సంతోషంగా సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా సమాజ సేవకుడు నవీన్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి తెలుగుదేశం పార్టీ పట్ల నిబద్ధత, అంకితభావం కలిగిన నాయకత్వాన్ని గుర్తించి, నూతన కమిటీలో అవకాశం కల్పించిన నారా చంద్రబాబు నాయుడు కి, నారా లోకేష్ బాబు కి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పూజల మల్లీ, చిన్న అంబయ్య, అమృత, గ్రామ ప్రజలు, పెద్దలు, పిల్లలు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ





**వెల్దుర్తి ప్రతినిధి, ఏప్రిల్ 16,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)** స్థానిక వెల్దుర్తి మండల కేంద్రంలో పీఎం శ్రీ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో స్కూల్ హెచ్ఎం కె చంద్రావతి గారు అధ్యక్షత వహించడం జరిగింది. అదేవిధంగా ఈరోజు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహాన్ని బీసీ సంక్షేమ సంఘం జాతీయ నాయకులు నక్కల మిట్ట శ్రీనివాసులు అలాగే వెల్దుర్తి మండల మాజీ ఎంపీపీ జ్ఞానేశ్వర్ గౌడ్ చేతుల మీదుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహాన్ని ఆవిష్కరించడం జరిగింది. అనంతరం బీసీ సంక్షేమ సంఘం జాతీయ నాయకులు నక్కల మిట్ట శ్రీనివాసులు .మాజీ ఎంపీపీ జ్ఞానేశ్వర్ గౌడ్. ఎస్సీ ఎస్టీ మైనారిటీ మరియు మహిళా ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మి. రాయలసీమ విద్యార్థి ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాయలసీమ రవీంద్రనాథ్ లు మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం. ఈ ప్రజాస్వామ్యానికి బలమైన పునాది మన రాజ్యాంగం. ఆ రాజ్యాంగం యొక్క ఆత్మ గౌరవంన్ని కాపాడుకోవడం మన అందరి బాధ్యత అని అన్నారు. అలాగే సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం. మన రాజ్యాంగాన్ని రూపొందించిన మహనీయుడు డా. బి.ఆర్. అంబేద్కర్ ఒక గొప్ప సందేశం ఇచ్చారు. రాజ్యాంగం ఎంత గొప్పదైనా, దాన్ని అమలు చేసే వాళ్లు మంచివాళ్లు అని అంబేద్కర్ తెలిపారు అని అన్నారు. అంతే కాకుండా ప్రతి ఒక్కరూ ఉన్నత విద్య ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఇలాంటి గొప్ప మహనియులను మనం ఎప్పటికీ మరువకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్కె జయన్న. సుగురు వెంకటేశ్వర్లు బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు. సురేష్ (యుటిఎఫ్) నాయకులు. అలాగే ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

# ఉపాధి హామీ పనులకు వెళ్తున్న ట్రాక్టర్ బోల్తా

**ఒకరు మృతి- 32 మందికి గాయాలు.**









**ఓబులవారిపల్లి ఏప్రిల్ 16 రిపబ్లిక్ న్యూస్.**

రైల్వే కోడూరు నియోజకవర్గం పెనగలూరు మండలం కొండూరు పంచాయతీ వెలగచర్ల గ్రామం నుండి ఉపాధి హామీ పనులకు గురువారం ట్రాక్టర్లో వెళుతున్న కార్మికుల ట్రాక్టర్ ప్రమాదవశాత్తు బోల్తా పడిన ఘటనలో ఒకరు మృతి చెందగా 32 మంది గాయాల పాలయ్యారని సబ్ ఇన్స్పెక్టర్ రఘురాం తెలియజేశారు, ప్రమాదం జరిగిన సంఘటన తెలిసిన వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని గాయపడ్డ వ్యక్తులను స్థానికుల సహకారంతో ఆటోలు మరియు అంబులెన్స్ ద్వారా రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించడం జరిగినది, ప్రమాదం జరిగిన ఘటన తెలిసి వెలగచర్ల గ్రామం తీవ్ర విషాదంలో మునిగిపోయినది,మృతి చెందిన వృద్ధిని కి పంచనామా నిర్వహించి అనంతరం పోస్టుమార్టం నిమిత్తం రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రి తరలించినట్లు ఆయన తెలియజేశారు మృతుని కి వయస్సు సుమారు 65 సంవత్సరాలు పైనే ఉంటుందని ఆయన అన్నారు ఈ నేపథ్యంలో ప్రమాద ఘటన తెలుసుకున్న రైల్వే కోడూరు జనసేన పార్టీ శాసనసభ్యుడు రాష్ట్ర ప్రభుత్వ విప్ అర్వ శ్రీధర్ మరియు కూడా చైర్మన్ రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ముక్కా రూపానంద రెడ్డి సతీమణిముక్కా వరలక్ష్మి రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని గాయపడ్డ వ్యక్తులను పరామర్శించి ప్రభుత్వ డాక్టర్లతో సంప్రదించి వారికి మెరుగైన వైద్యం అందించాలని వారు కోరారు అనంతరం వారు గాయపడ్డ వ్యక్తులను పరామర్శించి పార్టీ మరియు ప్రభుత్వం మీకు అండగా ఉంటుందని గాయపడ్డ వ్యక్తులకు హామీ ఇవ్వడం జరిగినది, అనంతరం తీవ్రంగా గాయపడిన వ్యక్తులను మెరుగైన వైద్యం కోసం తిరుపతి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించేందుకు సత్వరమే చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులకు వారు సూచించడం జరిగినది,బాధితులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని విధాలుగా సహకారం అందించాలని అధికారులను కోరారు,

## స్టేట్ ర్యాంక్ సాధించిన విద్యార్థినికి ఘన సన్మానం



**అనంతపురం ఎడ్యుకేషన్, ఏప్రిల్ 16, (రిపబ్లిక్ న్యూస్):**
ఇంటర్ పరీక్షలలో అనంతపురం జిల్లా శింగనమల మండలం సోధనపల్లి గ్రామానికి చెందిన డాల్ అనురాధ స్టేట్ ర్యాంక్ సాధించినట్లు విద్యార్థిని తల్లిదండ్రులు రమేష్ శివలక్ష్మి లు తెలిపారు. విద్యార్థిని కురుకుంట అంబేద్కర్ గురుకుల కళాశాలలో చదివింది. డాల్ అనురాధ ఇంటర్ పరీక్షలలో స్టేట్ ర్యాంక్ రావడంతో గురువారం కురుకుంట కళాశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు అనురాధను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం విద్యార్థిని డాల్ అనురాధ తల్లిదండ్రులకు వారు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి విద్యార్థిని అనురాధను ఆదర్శంగా తీసుకొని కష్టపడి చదివి, ఇలా.... మీరు కూడా ఆదర్శం కావాలని ఉపాధ్యాయునీలు విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు, తల్లిదండ్రులు,కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలు మున్సిపల్ కమిషనర్ పి. విశ్వనాథ్ బదిలీ

### 9 నెలల సేవల తర్వాత బదిలీ - అభివృద్ధి, పారిశుద్ధ్యంలో ప్రత్యేక ముద్ర

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 16)**
కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్‌గా పనిచేస్తున్న పి. విశ్వనాథ్‌ను రాష్ట్ర ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ మేరకు ప్రభుత్వం గురువారం జారీ చేసిన జీఓ నం. 414 ప్రకారం ఆయన స్థానంలో చల్లా ఓబులేసును కొత్త కమిషనర్‌గా నియమించింది.



గత ఏడాది జూలై 11న కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన విశ్వనాథ్ సుమారు 9 నెలలపాటు నగరానికి సేవలు అందించారు. ఈ కాలంలో పారిశుద్ధ్యం, పచ్చదనం, మౌలిక సదుపాయాల అభివృద్ధిలో ప్రత్యేక దృష్టి సారించి నగర ప్రజల్లో మంచి గుర్తింపు పొందారు.
నగరంలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టిన ఆయన, పిచ్చి మొక్కల తొలగింపు, రహదారి విస్తరణ వంటి కీలక పనులను చేపట్టారు. గుత్తేదారులకు రూ. 29 కోట్లకు పైగా బిల్లులు చెల్లింపులు చేసి అభివృద్ధి పనులకు ఊతమిచ్చారు. బుధవారపేట మెడికల్ కాలేజీ మలుపు విస్తరణ వంటి సమస్యలను పరిష్కరించడంలో కీలక పాత్ర పోషించారు. దామోదరం సంజీవయ్య కూడలి నుంచి ఎస్ఎస్ గార్డెన్స్ వరకు రూ. 30 కోట్లతో రహదారులు, డ్రైనేజీ పనులను ప్రారంభించారు. పాలనలో పారదర్శకతకు ప్రాధాన్యత ఇస్తూ కొన్ని విభాగాల్లో సంస్కరణలు చేపట్టారు. అవినీతి నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు.
'కర్నూలుకు హరితహారం' పేరుతో 30 వేల మొక్కలు నాటించి పచ్చదనాన్ని పెంపొందించారు. పారిశుద్ధ్యంపై కఠిన చర్యలు తీసుకుంటూ గార్బేజ్ పాయింట్ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ప్రజల భాగస్వామ్యాన్ని పెంచేందుకు వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.ఆర్థిక వనరుల సమీకరణలో భాగంగా పన్ను వసూళ్లను మెరుగుపరిచారు. కార్మికుల సంక్షేమంపై దృష్టి పెట్టి వేతనాల చెల్లింపులను సకాలంలో జరిగేలా చర్యలు తీసుకున్నారు. పారిశుద్ధ్య కార్మికులకు అవసరమైన పరికరాలను అందజేశారు.
టిడ్కో గృహాల మరమ్మత్తులు పూర్తి చేసి పేదలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. డాగ్ షెల్టర్ ఏర్పాటు, బ్యానర్ల నిషేధం, ఈట్ స్ట్రీట్లు, వెండర్ జోన్ల ప్రణాళికలు వంటి పలు కార్యక్రమాలు చేపట్టారు.
ప్రజలతో నేరుగా మమేకమయ్యేందుకు ప్రతి సోమవారం పీజీఆర్ఎస్, ప్రతి నెల డయల్ యువర్ కమిషనర్, ప్రతి శుక్రవారం ఓపెన్ ఫోరం నిర్వహించారు. సంతోష్ నగర్‌లో పైప్లైన్ లీకేజీ సమస్యను త్వరితగతిన పరిష్కరించి తాగునీటి సరఫరా మెరుగుపరిచారు.
మొత్తం మీద, తక్కువ కాలంలోనే పి. విశ్వనాథ్ నగర అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన అధికారిగా నిలిచారు.

## దళిత రత్న అవార్డులతో మెరిసిన జై భీమ్ జే. ఏ. సి నాయకులు..

**అభినందించి అవార్డులను అందజేసిన అంబేద్కర్ - బాబు జగ్జీవన్ రావు ఉత్సవ కమిటీ**

**గుంతకల్ ఏప్రిల్ 16 (రిపబ్లిక్ న్యూస్ )**
పొరుగు రాష్ట్రం అయిన తెలంగాణ లో మన గుంతకల్ వాసులకు దక్కిన గౌరవం.. తెలంగాణ రాష్ట్రంలో, ఉపాధి కోసం వెళ్లిన మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం,అనంతపురం జిల్లా ,గుంతకల్ మండల వాస్తవ్యులు అయినటువంటి జై భీమ్ అధ్యక్షుడు ఆదినారాయణ ( దంచర్ల గ్రామం), జై భీమ్ ఉపాధ్యక్షుడు ఎస్. శేఖర్ (బెల్డోన్ గ్రామశీ కర్నూలు జిల్లావాసి), మరియు జై భీమ్ జనరల్ సెక్రెటరీ తలారి సాలప్ప (దోసలుడికి గ్రామం), అక్కడ షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి మరియు సంక్షేమం కొరకు అలాగే వారి శ్రేయస్సు కోసం గత కొన్ని సంవత్సరాలుగా వీరు చేస్తున్నటువంటి నిరంతర కృషిని గుర్తించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి అంబేద్కర్ - బాబు జగ్జీవన్ రావు ల జయంతి ఉత్సవాలలో వారి సేవలని గుర్తించి దళిత రత్న అవార్డులను ప్రకటించింది. ఈ అవార్డులను ఉత్సవ కమిటీ వైస్ చైర్మెన్ బైండ్ల శ్రీనివాస్ మరియు గాయకుడు మరియు ఉద్యమకారుడు దరువు అశోక్ చేతుల మీదుగా ఆదినారాయణ, ఎస్. శేఖర్ మరియు తలారి సాలప్ప లు అందుకున్నారు.ఈ సందర్భంగా అవార్డు గ్రహీతలు మాట్లాడుతూ మానవత దృక్పథంతో ఉన్న ప్రతి ఒక్కరు సమాజ శ్రేయస్సు కోసం తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని కోరుతూ,ఈ అరుదైన గౌరవానికి వారు ఎంపిక అయినందుకు సంతోషం వ్యక్తం చేశారు...



# మంత్రాలయం సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం

### ఘటనాస్థలాన్ని పరిశీలించిన ఎస్పీ విక్రాంత్ పాటిల్







**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 16)**
కర్నూలు జిల్లా మంత్రాలయం మండలం చిలకలడోణ సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాద ఘటనాస్థలాన్ని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ గురువారం ఉదయం పరిశీలించారు.
ఘటనాస్థలానికి చేరుకున్న ఎస్పీ ప్రమాదానికి గల కారణాలు, పరిస్థితులను సమగ్రంగా పరిశీలించి వివరాలు సేకరించారు. మంత్రాలయం దర్శనానికి వస్తున్న కర్ణాటకకు చెందిన ఎనిమిది మంది ప్రాణాలు కోల్పోవడం అత్యంత దురదృష్టకరమని ఆయన పేర్కొన్నారు.బొలెరో వాహనం రెడీమిక్స్ ట్యాంకర్‌ను ఢీకొనడంతో ఈ ప్రమాదం సంభవించినట్లు ప్రాథమిక విచారణలో తేలినట్లు తెలిపారు. గాయపడిన వారికి తక్షణమే మెరుగైన వైద్యసేవలు అందించేందుకు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు.ఈ ప్రమాదంపై ఇప్పటికే కేసు నమోదు చేసినట్లు, ఎమ్మిగనూరు డిఎస్పీ భార్గవి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్పీ వెల్లడించారు.
ప్రజలు వాహనాలు నడిపేటప్పుడు రహదారి భద్రతా నియమాలు తప్పనిసరిగా పాటించాలని, సురక్షిత ప్రయాణం కోసం జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఎస్పీతో పాటు ఎమ్మిగనూరు టౌన్ సిఐ శ్రీనివాసులు, మంత్రాలయం ఎస్సై మల్లికార్జున పాల్గొన్నారు.

# మహిళల భద్రతపై అవగాహనకు శ్రీకారం

**"మీ రక్షణ మా బాధ్యత" ర్యాలీ ప్రారంభం -కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ జెండా ఊపి ప్రారంభం - హెల్ప్‌లైన్ నంబర్ల వినియోగంపై అవగాహన**








**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 16)**
మహిళలపై నేరాల నివారణకు అవగాహన కల్పించేందుకు కర్నూలులో "మీ రక్షణ మా బాధ్యత" పేరుతో అవగాహన కార్యక్రమం మరియు ర్యాలీని గురువారం నిర్వహించారు. కర్నూలు మెడికల్ కళాశాల ఆడిటోరియంలో జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ హాజరై జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మహిళల రక్షణ కోసం పోలీసులు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారని తెలిపారు. ఏ సమస్య వచ్చినా సంకోచం లేకుండా పోలీసులను సంప్రదించాలని మహిళలకు సూచించారు. చట్టాలపై అవగాహన పెరిగితే నేరాలు తగ్గుతాయని పేర్కొన్నారు.మహిళలు ఎటువంటి వేధింపులు ఎదుర్కొన్నా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, అత్యవసర పరిస్థితుల్లో 112, 181, 1098, 1930 హెల్ప్‌లైన్ నంబర్లను వినియోగించుకోవాలని సూచించారు. మహిళలపై నేరాల నివారణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.
జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలు, పట్టణాలు, గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పోలీసు అధికారులకు ఆదేశించామని, మహిళల భద్రత కోసం ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని ఎస్పీ తెలిపారు. యువతకు కూడా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు.
మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ ఉపేంద్రబాబు మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, వారి కార్యకలాపాలను గమనిస్తూ ఉండాలని సూచించారు.వైస్ ప్రిన్సిపల్ డా. శ్రీరాములు మాట్లాడుతూ అత్యవసర సమయంలో మహిళలు శక్తి యాప్‌ను వినియోగించుకోవాలని, సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.
రిటైర్డ్ ఐసీడీఎస్ అధికారి జుబేదా బేగం మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలకు మంచి విలువలు నేర్పించాలని సూచించారు.
కార్యక్రమం అనంతరం ఎస్పీ మెడికల్ కళాశాల ప్రొఫెసర్లు, డాక్టర్లను శాలువాలు, మెమెంటోలతో సన్మానించారు.
ఈ కార్యక్రమంలో మహిళా పీఎస్ డీఎస్పీ ఉపేంద్రబాబు, వైస్ ప్రిన్సిపల్స్ డా. శ్రీరాములు, డా. సింధియా శుభప్రద, డా. మాధవి శ్యామల, ఐసీడీఎస్ అధికారులు, అడ్వకేట్ నాగలక్ష్మి, సీఐలు మరియు మహిళా శక్తి టీం పోలీసులు పాల్గొన్నారు.

## గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్ ని పరామర్శించిన గుత్తి మండల తెదేపా నేతలు

**గుత్తి ఏప్రిల్ 16 (రిపబ్లిక్ న్యూస్)**
గుంతకల్ మాజీ ఎమ్మెల్యే హైదరాబాద్ లో మోకాలు శస్త్ర చికిత్స అనంతరం హైదరాబాద్ లోని తన నివాసం నందు విశ్రాంతి తీసుకుంటున్న మాజీ ఎమ్మెల్యే ఆర్. జితేంద్ర గౌడ్ ని గుత్తి తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు నేతలు గుత్తి మాజీ మార్కెట్ చైర్మన్ మోడే శ్రీనివాసులు యాదవ్,తెలుగుదేశం పార్టీ మాజీ క్లస్టర్ ఇంచార్జిలు : మహమ్మద్ ఆలీ,నెట్టికంటయ్య యాదవ్,మరియు మాజీ ఎంపీటీసీ రామకృష్ణ గౌడ్, ఒబిరెడ్డి యాదవ్, వాల్మీకి రామాంజనేయులు ముని చంద్ర గౌడ్ తదితరులు పరామర్శించి, ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు.త్వరగా కోలుకోని ప్రజాక్షేత్రంలోకి రావాలని ఆకాంక్షించారు.



## ప్రకృతి వ్యవసాయం -లాభసాటి వ్యవసాయం



**గుత్తి ఏప్రిల్ 16 (రిపబ్లిక్ న్యూస్)**
గుత్తి మండలం లోని వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో గుత్తి ఏడిఏ వెంకట రాముడు అధ్యక్షతన వ్యవసాయ శాఖ సిబ్బంది కి మండల వ్యవసాయ అధికారి ముస్తాక్ అహమ్మద్ గారు ఏపీసీన్ఫ ప్రకృతి వ్యవసాయం పై శిక్షణ రానున్న కాలం లో ప్రకృతి వైపారీత్యాల కు తట్టుకునే విధంగా రైతులు పీఎండ్స్ (ప్రీ మాన్సూన్ డ్రై సౌయింగ్ పద్ధతులు మరియు హాఫ్ మూన్ పద్ధతులను అనుసరించి వ్యవసాయం చేసుకోవాలని ఏపీసీన్ఫ సిబ్బంది తో శిక్షణ ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్ (పీఎండ్స్ ) మరియు 365 రోజులు పంటలతో భూమిని కప్పబడివుంచు విధానం (365 డీజీసీ )- అత్యంత కీలకమైన అంశాలు. దీని వల్ల వర్షాధార భూముల్లో సంవత్సరం పొడవునా వివిధ రకాల పంటలను సాగు చేస్తూ రైతులు సంవత్సరానికి మూడు పంటలు పండించగలుగుతున్నారు.రాష్ట్రంలోని అన్ని ప్రధాన పంటలకు ఏ-గ్రేడ్ మల్టీ క్రాపింగ్ మోడల్స్ - దీని వల్ల ప్రతి సీజన్‌లో వైవిధ్యమైన పలు రకాల పంటలు పండించడం ద్వారా రైతులకు ప్రతినెల ఆదాయం వస్తుందని ఏ డి ఏ వెంకటరాముడు తెలిపారు.ఈ కార్యక్రమం లో వెలుగు సి ఓ ఆర్డినేటర్ లలిత, ఏపీసీన్ఫ సిబ్బంది అరుణ డి టీ టీ వసుందర,రామాంజి, బాషా రుక్మిణి, దేవి మరియు వ్యవసాయ సిబ్బంది వి వి ఏ వి ఎస్ ఏ వి హెచ్ ఏ ఎంపీఓ లు అందరూ పాల్గొన్నారు.

## రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల కోసం పోరాటం కొనసాగుతుంది

### : ఎస్వీ మోహన్ రెడ్డి

**కర్నూలులో వైఎస్సార్సీపీ సమాలోచన సమావేశం**

**ప్రాజెక్టుల సాధన వరకు ఉద్యమం ఉద్ధృతం చేయాలని నిర్ణయం**




**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 16)**
రాయలసీమ ప్రాంత సాగునీటి ప్రాజెక్టులపై సమగ్ర సమాలోచన సమావేశం వైఎస్సార్సీపీ కర్నూలు జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి అధ్యక్షతన పార్టీ ఆదేశాల మేరకు కర్నూలులో నిర్వహించబడింది.
ఈ సందర్భంగా ఎస్వీ మోహన్ రెడ్డి మాట్లాడుతూ రాయలసీమ అభివృద్ధికి అత్యంత కీలకమైన రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్, గుండ్రేవుల వంటి సాగునీటి ప్రాజెక్టులను సాధించుకునే వరకు వైఎస్సార్సీపీ పోరాటం ఆపబోదని స్పష్టం చేశారు. రాష్ట్రంలో చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తూ, రాయలసీమ కూటమి నాయకులు ప్రాంత గౌరవాన్ని కాపాడుతున్నారా అనే ప్రశ్నను లేవనెత్తారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి, సాకే శైలజానాథ్ రెడ్డి, కర్నూలు జిల్లా అబ్జర్వర్ గంగుల ప్రభాకర్ రెడ్డి, నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి హాజరయ్యారు.అలాగే కర్నూలు పార్లమెంట్ సమన్వయకర్త బుట్టా రేణుక, ఆదోని మాజీ ఎమ్మెల్యే వై సాయి ప్రసాద్ రెడ్డి, మంత్రాలయం ఎమ్మెల్యే వై బాల నాగిరెడ్డి, ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి, ఎమ్మిగనూరు ఇంచార్జి ఎర్రకోట రాజీవ్ రెడ్డి, పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి, జడ్పీటీసీ చైర్మన్ పాపి రెడ్డి, ఎమ్మెల్సీ డా. మధుసూదన్, రాష్ట్ర అధికార ప్రతినిధి బి.వై. రామయ్య, రాష్ట్ర మహిళా విభాగ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్వీ విజయ మనోహరి, విజయ డైరీ చైర్మన్ ఎస్వీ జగన్ మోహన్ రెడ్డి తదితర రాష్ట్ర, జిల్లా నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.
ఈ సమాలోచన సమావేశంలో రాయలసీమ సాగునీటి అభివృద్ధిపై పార్టీ భవిష్యత్ కార్యాచరణపై చర్చించి, ప్రజల హక్కుల సాధన కోసం ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేయాలని నిర్ణయించారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No.2023/87888
శుక్రవారం 17 ఏప్రిల్ 2026

## కూడేరు మండలంలో కలెక్టర్ ఆనంద్ విస్తృత పర్యటన



**అనంతపురం సంక్షేమం, ఏప్రిల్ 16,(రిపబ్లిక్ న్యూస్):** కూడేరు మండలంలో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ విస్తృతంగా పర్యటించారు. గురువారం కూడేరు మండలంలోని కొర్రకోడు పరిధిలోని పిఏబిఆర్ డ్యాం వద్ద సత్యసాయి వాటర్ సప్లయి స్కీం, అనంతపురం నగర పాలక సంస్థకు సంబంధించిన స్కీం, ఎస్ఎస్ఆర్డిడబ్ల్యుపి యూనిట్ లను, హెడ్ వర్క్ లను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. పిఏబిఆర్ డ్యాంలో ఎంత నీరు ఉంది, వేసవిలో త్రాగునీటికి ఎంతనీరు అవసరం అవుతుంది, తదితర వివరాలను జిల్లా కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.

**రీసర్వే యాక్టివిటీలను జాగ్రత్తగా చేపట్టాలి**

ఈ సందర్భంగా వేసవిలో త్రాగునీటి సమస్య రాకుండా చూడాలని, ఇందులో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఇందులో భాగంగా అక్కడి వర్కర్లతో మాట్లాడుతూ వారి సమస్యలను తెలుసుకుని, సంబంధిత సిఈఓతో మాట్లాడుతున్నామని, 2,3 నెలలకు సంబంధించి పేమెంట్ ఇచ్చే ఏర్పాట్లు చేయిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. అనంతరం మరుట్ల గ్రామంలో రీసర్వే పనులు, అసైన్ మెంట్ కు సంబంధించిన అర్జీల వివరాలను ఆరా తీసి, డ్రిప్ ఇరిగేషన్ గురించి అడిగి తెలుసుకున్నారు. రీసర్వే యాక్టివిటీలను జాగ్రత్తగా చేపట్టాలని, అసైన్ మెంట్ అర్జీలను తనిఖీ చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. తదనంతరం సుజాలాన్ యూనిట్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమిషనర్ జశ్వంత్ రావు, హెచ్ఎల్సి ఎస్ఈ సుధాకర్ రేవు, నగర పాలక సంస్థ ఎస్ఈ రాజశేఖర్, కూడేరు తహసీల్దార్ ఉదయ భాస్కర్, పబ్లిక్ హెల్త్, ఆర్డబ్ల్యుఎస్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రైతులపై పోలీసుల దౌర్జన్యం అరెస్టులు

**రైతులు నష్టపరిహారం అడిగితే అక్రమ అరెస్టులా**

**కలెక్టర్ జోక్యం చేసుకొని రైతులకు న్యాయమైన నష్టపరిహారం ఇప్పించాలి**

**రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి రామకృష్ణ డిమాండ్**







**ఓర్వకల్లు ప్రతినిధి, ఏప్రిల్ 16,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)** గురువారం రోజున తిప్పాయిపల్ల వద్ద జరుగుతున్న కరెంటు పనుల వద్ద నష్టపరిహారం కోసం పనులను అడ్డగించిన రైతులను ఓర్వకల్లు ఎస్సై సునీల్ కుమార్ వారి సిబ్బంది రైతులను అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు, ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి రామకృష్ణ ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి నాగన్న రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు మధుసూదన్ చంద్రబాబు నాయుడు సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు షాజహాన్ శ్రీధర్ రైతులతో కలిసి అరెస్టు చేసిన రైతులను తక్షణమే విడుదల చేయాలని రైతులకు న్యాయమైన నష్టపరిహారం చెల్లించాలని పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా వారి ఆమోదం లేకుండా హై పవర్ తీగలను మెగా కంపెనీ వారు పట్టా భూములలో అక్రమంగా ఏవిధంగా వేస్తారని ఆవేదన వ్యక్తం చేశారు వారి పరిహారం కోసం రైతులు పోరాడుతుంటే ఓర్వకల్లు పోలీసు వారు అక్రమంగా రైతులను అరెస్ట్ చేసి నిర్బంధించడం సరైనది కాదని అన్నారు తక్షణమే రైతులతో ఉన్నతాధికారులు చర్చించి న్యాయమైన నష్టపరిహారాన్ని చెల్లించాలని డిమాండ్ చేశారు అనంతరం ఎస్సై సునీల్ కుమార్ గారు రైతులను వదిలివేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బాధిత రైతులు మరియు రైతు సంఘం నాయకులు బుగ్గ రాముడు సూర్యనారాయణ మల్లీ మద్దిలేటి రాజన్న దస్తగిరి ఎర్రమల మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు

## గృహ నిర్మాణ పథకాల అమలు వేగవంతం చేయాలి

**గూగుల్ మీట్ లో హౌసింగ్ పీడీ శైలజ ఆదేశం**



**అనంతపురం సంక్షేమం, ఏప్రిల్ 16, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లా కలెక్టర్ ఆనంద్ ఆదేశాల మేరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అమలు చేస్తున్న పీ.ఎం.ఏ.వై-1.0, పీ.ఎం.ఏ.వై-2.0, పీ.ఎం.ఏ.వై గ్రామీణ్ పథకాల అమలు వేగవంతం చేయాలని హౌసింగ్ పీడీ శైలజ ఆదేశించారు. హౌసింగ్ శాఖ ఆధ్వర్యంలో అమలవుతున్న పథకాలపై జిల్లాలోని డీఈఈలు, ఏఈఈలతో గురువారం సాయంత్రం ఆమె గూగుల్ మీట్ నిర్వహించారు. డివిజన్ల వారీగా సమీక్షించారు. గృహ నిర్మాణాలకు సంబంధించిన అన్నీ అంశాలపై ఆమె చర్చించారు. హౌసింగ్ పురోగతిపై ప్రతి రోజూ సమీక్షించి, పురోగతి సాధించేలా చూడాలని కలెక్టర్ ఆనంద్ ఆదేశించారన్నారు. కేటగిరి-1, 2 నుంచి కేటగిరి-3 కి ఆప్షన్ మార్పు అంశాన్ని సీరియస్ గా తీసుకొని లబ్ధిదారులను చైతన్యపరచాలని సూచించారు.

## దేవమ్మ మడుగు వద్ద అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు

**నీటి వనరుల పరిరక్షణకు ప్రాధాన్యం - చెరువు నిల్వ సామర్థ్య పెంపుపై కలెక్టర్ డా. ఏ. సిరి ఆదేశాలు**





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 16)** దేవమ్మ మడుగు వద్ద జరుగుతున్న అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి హెచ్చరించారు. గురువారం కర్నూలు మండలం ఆర్.కె. దుద్యాల గ్రామం సమీపంలోని తెలంగాణఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సరిహద్దులో ఉన్న దేవమ్మ మడుగు చెరువును ఆమె పరిశీలించారు.

ఈ సందర్భంగా చెరువులో జరుగుతున్న ఇసుక అక్రమ రవాణా, నీటి నిల్వ సామర్థ్యం, తాగునీటి సమస్యలపై వివరాలు తెలుసుకున్నారు. తెలంగాణ వైపు నుండి జరుగుతున్న అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.

అక్రమ ఇసుక తవ్వకాల వల్ల చెరువుల స్థితి దెబ్బతినడంతో పాటు భూగర్భ జలాలపై ప్రతికూల ప్రభావం పడుతుందని కలెక్టర్ తెలిపారు. ఇది రెండు రాష్ట్రాలకు సంబంధించిన సమస్య కావడంతో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లనున్నట్లు పేర్కొన్నారు.

ప్రాంత ప్రజలకు దేవమ్మ మడుగు ప్రధాన నీటి వనరుగా ఉండటంతో సాగు, త్రాగునీటి అవసరాలను సమర్థంగా తీర్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. చెరువు నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచి భూగర్భ జలాల స్థాయిని మెరుగుపరచాలని, వర్షాకాలంలో వచ్చే నీటిని సమర్థవంతంగా నిల్వచేసే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

నీటి వనరుల పరిరక్షణలో ప్రభుత్వం కట్టుబడి ఉందని, స్థానిక సమస్యల పరిష్కారంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీవో సందీప్ కుమార్, జడ్పీ సీఈవో జి.వి రమణా రెడ్డి, అడిషనల్ కమిషనర్ ఆర్.జి.వి కృష్ణ, తహశీల్దార్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# హంద్రీనీవా లైనింగ్ పనుల్లో భారీ అవినీతి

**వైయస్సార్ సిపి జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి**




**కర్నూల్ ప్రతినిధి, ఏప్రిల్ 16, (రిపబ్లిక్ న్యూస్):** హంద్రీనీవా లైనింగ్ పనుల్లో భారీ అవినీతి జరిగిందని అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. గురువారం కర్నూల్ పట్టణంలో వైయస్ఆర్ సీపీ కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎస్వీ మోహన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల సమాలోచన కార్యక్రమానికి అనంతపురం జిల్లా వైయస్సార్ సీపీ అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, ప్రోగ్రాం కన్వీనర్ మాజీ మంత్రి సాకే శైలజానాథ్, మాజీ ఎంపీ రంగయ్య, కర్నూల్ జిల్లాకు సంబంధించిన పలువురు ప్రజాప్రతినిధులు, సమన్వయకర్తలు, కర్నూల్ జిల్లా ముఖ్య నాయకులు హాజరయ్యారు.

**5 టీఎంసీల హంద్రీనీవాను 40టీఎంసీలకు పెంచాం ప్రాజెక్టు నిర్మాణం కోసం ఏకంగా రూ. 5484 కోట్లు ఖర్చు**

ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూవరుసగా తొమ్మిదేళ్ల పాటు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు హంద్రీనీవా ప్రాజెక్టు కోసం ఖర్చు చేసింది కేవలం రూ.24 కోట్లు మాత్రమే. వైయస్సార్ సీఎం 2004లో అయ్యాక 5 టీఎంసీలతో తాగునీటి ప్రాజెక్టుగా ఉన్న హంద్రీనీవాను 40 టీఎంసీలకు పెంచి తాగు,సాగు నీటి ప్రాజెక్టుగా మార్చేశారు. హంద్రీనీవా ప్రాజెక్టు నిర్మాణం కోసం ఏకంగా రూ. 5484 కోట్లు ఖర్చు చేసిన ఘనత దివంగత వైయస్సార్ కే దక్కుతుంది.

**పోతిరెడ్డిపాడు హంద్రీనీవా ఖర్చు రూ. 300 కోట్లు**

పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ సామర్థ్యాన్ని 11 వేల క్యూసెక్కుల నుంచి 44 వేల క్యూసెక్కులకు పెంచారు. 201419 మధ్య సీఎంగా చేసిన చంద్రబాబు హంద్రీనీవాకి చేసిన ఖర్చు కేవలం రూ 300 కోట్లు మాత్రమే. 2024లో మళ్లీ చంద్రబాబు సీఎం అయ్యాక రాయలసీమ ప్రాజెక్టు జీవోను రద్దు చేయడంతోపాటు హంద్రీనీవా ప్రాజెక్టు సామర్థ్యాన్ని 6300 క్యూసెక్కుల నుంచి 3850 క్యూసెక్కులకు తగ్గిస్తూ దుర్మార్గమైన నిర్ణయం తీసుకున్నాడు. రాయలసీమ ప్రాంతానికి తీరని ద్రోహం చేస్తున్నాడు. ప్రజలకు వాస్తవాలు తెలియజేస్తుంటే ఓర్చుకోలేక వైయస్సార్సీపీ నాయకుల వ్యక్తిత్వాన్ని హననం చేస్తున్నారు. బాధ్యత గల పదవుల్లో ఉన్న నాయకులు బూతులతో ఎదురుదాడి చేస్తున్నారు. రాయలసీమ ప్రాజెక్టుల ఆవశ్యకతపై దుష్ప్రచారం చేస్తున్నారు. హంద్రీనీవా లైనింగ్ పనుల పేరుతో భారీ అవినీతికి పాల్పడ్డారు. రాయలసీమ ప్రజలకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకునేది లేదు. రాయలసీమకు జరుగుతున్న ద్రోహంపై మంత్రులు, ఎమ్మెల్యేలు చంద్రబాబుని నిలదీయాలి. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పూర్తి చేసే వరకు వైయస్సార్సీపీ ఉద్యమిస్తుందని హెచ్చరిస్తున్నాం.

## కార్యకర్తలను పరామర్శించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి





**కల్లూరు ప్రతినిధి, ఏప్రిల్ 16,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)** కర్నూలు ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ నందు గుండె సంబంధిత సమస్యతో చికిత్స పొందుతున్న కల్లూరు మండలం, ఎర్రకత్వ గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి కార్యకర్త కమ్మయ్య ను పరామర్శించి, కమ్మయ్య ప్రస్తుత పరిస్థితిని డాక్టర్ల ను అడిగి తెలుసుకోని, మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, కాటసాని రామభూపాల్ రెడ్డి, అదే గ్రామానికి చెందిన వైఎస్ఆర్సీపీ కార్యకర్త ధనుంజయుడు అనారోగ్యంతో కోమాలోకి వెళ్లగా, ఆయనను ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లో పరామర్శించి,బాధిత కుటుంబ సభ్యులను ధైర్యం చెప్పి, ధనుంజయుడికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరిన వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి

## కల్తీ విత్తనాలను అరికట్టాలని జెడిఏ కి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి జగన్నాథంవిజ్ఞప్తి



**కర్నూలు ప్రతినిధి, ఏప్రిల్ 16,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)** ఈ సందర్భంగా కే జగన్నాథం మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో ఖరీఫ్ సీజన్ మరొక రెండు నెలలు ప్రారంభం అవుతుంది. రైతులకు 90 శాతం సబ్సిడీపై రైతులకు అవసరమైన మేరకు విత్తనాలు ఇవ్వాలని ప్రతి సంవత్సరం నాణ్యతలేని విత్తనాలు కాలం చెల్లిన విత్తనాలను బయటి మార్కెట్లో వ్యాపారస్తులు అమ్ముతున్నారు వీటిని అరికట్టడంలో ప్రభుత్వం ప్రతి సంవత్సరం పూర్తిగా విఫలమవుతుంది, ఈ సంవత్సరము వేరుశనగ ఆముదము కంది మొదలయ్య పంటలు ఎక్కువగా రైతులు సాగు చేసే అవకాశం ఉంది కావున 90 శాతం సబ్సిడీపై రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలి కానీ ప్రభుత్వం వ్యాపారస్తుల దగ్గర అధిక ధరలకు కొనుగోలు చేసి సరఫరా చేస్తుంది దీని ద్వారా రైతుల కన్నా వ్యాపారస్లు ఎక్కువ లాభాలు ఆర్జిస్తున్నారు. ప్రభుత్వ ధనం వృధా కాకుండా మార్కెట్లో ఉన్న ధరకు విత్తనాలు కొనుగోలు చేసి గ్రేడింగ్ చేసి శుద్ధి చేసి రైతులకు ఇవ్వాలి వ్యాపారస్తులు నాన్నతలేని,కచారతో కూడుకున్న వేరుశనగ విత్తనాలు సరఫరా చేస్తున్నారు. దీనిని ప్రభుత్వం అనుమతించరాదు పత్తి విత్తనాలు ప్రతి సంవత్సరము ఇతర రాష్ట్రాల నుండి లేదా మన జిల్లా నుండి రోజు విత్తనాలు విక్రయాలు చేస్తారు విత్తనాలు నింపి ప్రభుత్వా అనుమతి లేకుండా వాటిని సరఫరా చేస్తున్నారు అందమైన ప్యాకెట్లు రంగురంగుల ప్యాకెట్లతో ఈ విత్తనాలను విక్రయిస్తారు గ్రామీణ ప్రాంతాల్లో పత్తి విత్తనాలు మిరప విత్తనాలు కూడా విక్రయిస్తారు వీటిని కొని రైతులు చాలా నష్టపోతున్నారు పంట దిగుబడి రాదు పూతకాయ కూడా రాకుండా రైతుల లక్షల రూపాయలు నష్టపోయిన సందర్భంగా చాలా ఉన్నాయి కావున ప్రభుత్వ అనుమతులు లేని విత్తనంలో మీరు ఏమాత్రం అంగీకరించకూడదు అనుమతించకూడదు. ఈ సందర్భంగా జెడికి కొన్ని డిమాండ్స్ వివరించారు ముఖ్యంగా నాణ్యమైన కల్తీ లేని విత్తనాలు సరఫరా చేయాలని, వ్యాపారస్తులు లూజు విత్తనాలు అమ్మితే వారిపై వెంటనే అధికారుల క్రిమినల్ కేసులు పెట్టి సీజ్ చేయాలని చెప్పి, సకాలంలో బ్యాంకు అధికారులు రైతులకు రుణాలు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో జిల్లాలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి శ్రీనివాసరావు ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం కల్లూరు మండలం కార్యదర్శి బి బి రాముడు, బోయ రాజు, ఉమర్ భాషా పాల్గొన్నారు

# బిసిలకు పెద్దపీట వేసిన జగన్

**వారికిచ్చిన హామీలను నెరవేర్చారు**

**వైసిపి రాష్ట్ర కో-ఆర్డినేటర్ సజ్జల**



**అమరావతి,ఏప్రిల్ 16, (రిపబ్లిక్ న్యూస్):** బిసిల సాధికారతకు వైఎస్ జగన్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని వైసిపి రాష్ట్ర కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో గురువారం నిర్వహించిన బిసి సెల్ సమావేశంలో సజ్జల మాట్లాడారు. జగన్ బిసిల కోసం విధానపరమైన నిర్ణయాలు తీసుకున్నారని, ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని తెలిపారు. సమాజంలో వెనుకబడిన తరగతుల జీవితాల్లో వెలుగులు నింపాలనే తాపత్రయంతో పనిచేశారని అన్నారు. కూటమి ప్రభుత్వంలో అవినీతి వ్యవస్థీకృతంగా మారిందన్నారు. ప్రతిచోటా రాజకీయ జోక్యం ఉంటోందని, రాజధాని పేరుతో మోయలేనంత భారం, వ్యతిరేకించిన వారంతా దేశద్రోహులు అనే ముద్ర వేస్తున్నారని తెలిపారు. అమరావతి భారం రాష్ట్రమంతా భరించాలంటున్నారని, జనాన్ని మభ్యపెట్టి మాటలతో కోటలు కడుతున్నారని అన్నారు. కాంట్రాక్టర్లకు మొబిలైజేషన్ అడ్వాన్సులు ఇచ్చారని తెలిపారు. హైరైజ్ పేరుతో 40 అంతస్తులు, 50 అంతస్తులు కట్టాలనుకోవడం మోయలేని భారమని అన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తే అరెస్టులు చేస్తున్నారని, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూడి శ్రీహరిని అందులో భాగంగానే అరెస్టు చేశారని అన్నారు. నరసరావుపేటలో టిడిపి ఎమ్మెల్యే.. ఎస్పి ఆఫీసులోనే హడావుడి చేస్తే కనీసం కేసు కూడా లేదని అన్నారు. ఎమ్మెల్సీ రమేష్‌యాదవ్ మాట్లాడుతూ.. జగన్ కోసం ప్రాణాలు ఇవ్వడానికి కూడా వెనుకడుగు వేయబోమని అన్నారు. యాదవ సామాజికవర్గం నుండి ఎమ్మెల్సీగా ఎన్నికైన ఐదో వ్యక్తినని తెలిపారు. మాజీ మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ.. ఏలూరులో జరిగిన బిసి గర్జనతో వైసిపి 151 సీట్లు వచ్చాయని, జగన్‌కు బిసిలు ఎప్పుడూ తోడుగా ఉండాలని అన్నారు. మాజీ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ.. బడుగు బలహీనవర్గాలు అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో జగన్ విద్యారంగంలో సమూల మార్పులు చేశారని తెలిపారు.



# రియల్ ఎస్టేట్ వ్యాపారులతో దోస్తీ?

## కాసులకు కక్కుర్తి

**-ప్రభుత్వ భూముల అన్యాక్రాంతంపై ఆరోపణలు -ఫిర్యాదులపై చర్యలు శూన్యం, రైతుల ఆవేదన**



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 16)**
కర్నూలు రూరల్ తహసిల్దార్ టీవీ రమేష్ బాబు పై ప్రభుత్వ భూముల వ్యవహారాల్లో అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నారనే ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. రియల్ ఎస్టేట్ వ్యాపారులతో కుమ్మక్కై ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం చేయిస్తున్నారని సామాజిక కార్యకర్త వంగాల మురళీధర్ రెడ్డి ఆరోపించారు.
ఈ అంశంపై ఆయన ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త, హైకోర్టు, రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీలకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. తహసిల్దార్ పై ఇప్పటికే దాదాపు 70కి పైగా అవినీతి ఆరోపణలు ఉన్నాయని పేర్కొన్నారు.

### ఫిర్యాదులు పరిష్కారం కాకుండానే డిస్పోజల్?

ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన పీజీఆర్ఎస్‌లో వచ్చిన ఫిర్యాదులను పరిష్కారం చేయకుండానే డిస్పోజ్ చేస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గ్రామ, మండల స్థాయిలో స్పందన లేకపోవడంతో ప్రజలు కలెక్టర్ కార్యాలయానికి క్యూ కడుతున్న పరిస్థితి నెలకొంది.

### సర్వే, హద్దుల వివాదాల్లో జాప్యం రైతుల ఇబ్బందులు

భూముల సర్వే, హద్దుల నిర్ధారణలో ఆలస్యం కారణంగా రైతులు న్యాయస్థానాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆన్‌లైన్ రికార్డులు, వన్-బి, అడంగల్‌లో లోపాలు సృష్టించి లంచాలు తీసుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### ప్రభుత్వ భూముల అన్యాక్రాంతం ఆరోపణలు

ఇరిగేషన్, ఎండోమెంట్, వక్ఫ్ బోర్డు భూములను కూడా అన్యాక్రాంతం చేసి, తమకు అనుకూలంగా ఉన్న వారికి మ్యూటేషన్‌లు చేస్తూ కోట్ల రూపాయల విలువైన భూములను కబ్జా చేయిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి.

### గ్రామాల్లో ఉదయం పర్యటనలు కబ్జాదారులకు సహకారం?

తహసిల్దార్ తెల్లవారుజామున గ్రామాల్లో పర్యటిస్తూ, కబ్జా చేస్తున్న భూములను స్వయంగా పరిశీలించి సహకరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ వ్యవహారంలో గ్రామ తలారి, సీఆర్వో, సర్వేయర్లు కూడా పాలుపంచుకుంటున్నారనే విమర్శలు ఉన్నాయి.

### రుద్రవరం కేసు ....

రుద్రవరం గ్రామంలో సర్వే నంబర్ 776లో రైతు లక్ష్మన్నకు చెందిన భూమిని కబ్జా చేసినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆరోపణలు ఉన్నాయి. తన జీవనాధారమైన నిమ్మ చెట్లను కూడా నాశనం చేశారని బాధితుడు వాపోయాడు.

### కల్వాల గ్రామంలో వివాదం

కల్వాల గ్రామంలో సర్వే నంబర్ 942లో సరైన పత్రాలు లేకపోయినా మ్యూటేషన్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. దేవమ్మ అనే రైతు తన భూమిపై దౌర్జన్యంగా సాగు చేస్తున్నారని పలుమార్లు ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోయిందని తెలిపారు.

### రైతుల ఆవేదన...

"మా పూర్వీకుల భూమిని తిరిగి పొందేందుకు ఎన్నోసార్లు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నాం. ఇప్పటికైనా న్యాయం చేయాలి" అని 70 ఏళ్ల దేవమ్మ ఆవేదన వ్యక్తం చేశారు.

### కలెక్టర్ జోక్యం కోరుతూ ...

ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో దర్యాప్తు జరిపించి, పీజీఆర్ఎస్ మరియు ప్రజా ఫిర్యాదులను సమగ్రంగా పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు. పారదర్శకతతో చర్యలు తీసుకుంటేనే ప్రజల్లో విశ్వాసం పెరుగుతుందని అభిప్రాయం వ్యక్తమవుతోంది.

## కడప చెన్నై జాతీయ రహదారిపై బ్లాక్ స్పాట్స్ ప్రాంతాలను పరిశీలించిన పోలీసు అధికారులు.






**ఓబులవారిపల్లి ఏప్రిల్ 16 రిపబ్లిక్ న్యూస్.** కడప చెన్నై జాతీయ రహదారిపై బ్లాక్ స్పాట్స్ ను రైల్వేకోడూరు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో ఓబులవారిపల్లి సబ్ ఇన్స్పెక్టర్ మహేష్ నాయుడు జాతీయ రహదారి ఏఈ దిలీప్ పరిశీలించడం జరిగినది,ఓబులవారిపల్లి మండలం మరియు పుల్లంపేట మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని జాతీయ రహదారి పై గల బ్లాక్ స్పాట్స్ ప్రాంతాలను పరిశీలించారు.
ఈ పరిశీలనలో భాగంగా రహదారుల ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి, ప్రవదాల నివారణకు అవసరమైన భద్రతా చర్యలపై సమీక్ష నిర్వహించాడం జరిగినది,ముఖ్యంగా వాహనదారుల భద్రత దృష్ట్యా సూచిక బోర్డులు ఏర్పాటు, స్పీడ్ నియంత్రణ చర్యలు, రోడ్డు మరమ్మత్తులు మరియు ఇతర మౌలిక సదుపాయాల మెరుగుదలపై అధికారులతో చర్చించడం జరిగింది
ప్రజల ప్రాణ రక్షణకు ప్రాధాన్యతనిస్తూ,తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగినది,వాహనదారులు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిస్తూ, అప్రమత్తంగా వాహనాలు నడపాలని ద్విచక్ర, ఫోర్ వీలర్, భారీ వాహనదారులకు, పాదాచార్యులకు పోలీస్ అధికారులు హెచ్చరిక జారీ చేశారు.

# పరిశ్రమలు రాకుండా కుట్ర

## జగన్ తీరుపై మండిపడ్డ మంత్రి జనార్ధన్ రెడ్డి

**అమరావతి,ఏప్రిల్ 16 రిపబ్లిక్ న్యూస్.**
ప్రతిపక్ష నాయకుడు రాష్ట్రానికి పరిశ్రమలు రాకుండా చేస్తాడా అంటూ వైఎస్ జగన్‌పై మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. పరిశ్రమలు రాష్ట్రానికి రాకుండా చేయాలనే ఉద్దేశంతో జువ్వలదిన్నె వద్దకు వెళ్లి అనవసర వ్యాఖ్యలు చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. 'అధికారంలోకి వచ్చాక రాష్ట్రానికి వచ్చిన వారిని లేపేస్తాం, పంపేస్తా, చంపేస్తా' అంటూ జగన్ బెదిరింపులకు దిగుతున్నారని మంత్రి ఆరోపించారు. లూలు వంటి పెద్ద కంపెనీలు కూడా జగన్ దెబ్బకు భయపడి వెనక్కి వెళ్లిపోయాయని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం రాజకీయ ఉనికిని కాపాడుకోవడానికే జగన్ ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. జువ్వలదిన్నె ప్రాజెక్టును తన పాలనలో ఎందుకు అమలు చేయలేదని మంత్రి ప్రశ్నించారు. దేశవ్యాప్తంగా వస్తున్న పెట్టుబడుల్లో 25 శాతం ఆంధ్రప్రదేశ్‌కే వస్తున్నాయని, అయినప్పటికీ ప్రతి నెలా ఏదో ఒక కార్యక్రమం పెట్టి జగన్ భయపెట్టే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. గన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రజావేదికను కూల్చివేశాడని, పూర్తి కాకముందే ప్రాజెక్టులకు రిబ్బన్ కటింగ్ చేయడం గత ప్రభుత్వ అలవాటని విమర్శించారు. సరైన ప్రణాళిక లేకుండా డీపీఆర్‌లు తయారు చేసి పంపించారని, దీంతో అనేక ల్యాండ్ ఇష్యూలు తలెత్తాయని అన్నారు. తమ ప్రభుత్వం వచ్చాక వాటిని పరిష్కరించి ప్రాజెక్టులను ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు. తన హయాంలో జువ్వలదిన్నె ప్రాజెక్టు పనులను ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. పీపీపీ మోడల్‌లో విద్యాసంస్థలపై వచ్చిన సమస్యలను పరిష్కరిస్తున్నామని, జగన్ చెప్పిన లెక్కలు తప్పని ప్రజల ముందు నిరూపిస్తామని అన్నారు. మత్స్యకారుల సమస్యలపై స్పందిస్తూ వారి హక్కులను గౌరవిస్తామని, అవసరమైతే ప్రభుత్వం జోక్యం చేసుకుంటుందని తెలిపారు. తమిళనాడు నుంచి వచ్చిన మత్స్యకారులు మెకనైజ్డ్ బోట్లతో వచ్చి ఇబ్బందులు సృష్టించారని, ఆ బోట్ల స్వాధీనంపై కూడా వివాదాలు ఉన్నాయని పేర్కొన్నారు. కళ్లు మూసుకుంటేనే మూడేళ్లు అయిపోతాయని చెప్పే జగన్, అయిదేళ్లు కళ్లు మూసుకుని రాష్ట్రాన్ని నాశనం చేశాడని మంత్రి మండిపడ్డారు. ఇప్పుడు మళ్లీ కళ్లు మూసుకుంటే రాజకీయంగా జగన్ కనిపించకుండా పోతాడంటూ బీసీ జనార్ధన్ రెడ్డి వ్యాఖ్యానించారు.

# నాసిరకం ఆహారమే రోగులకు శాపం

**పౌష్టిక ఆహారంలో నాణ్యత కొరత**
**అగమ్య గోచరంగా రోగులు వ్యథ**
**ఆహారంలో నాణ్యత లోపించిన వైనం**
**తినలేక రోగుల అవస్థల వర్ణనాతీతం**






**రిపబ్లిక్ క్రైమ్, ఏప్రిల్ 16, అనంతపురం జిల్లా**
అనంతపురం సర్వజన ఆసుపత్రిలో రోగులకు అందించే పౌష్టిక ఆహారం నాణ్యత లోపించింది. దీంతో రోగుల వ్యథలు వర్ణనాతీతంగా మారాయి. ఆహారం తినాలనిపించినా రోగులు తినలేక వారు ఎవరికి చెప్పుకోలేక ఎవరికైనా చెబితే .. తన రోగులతో పాటు ఇతర రోగులు ఇబ్బంది పడతారు అనే ఉద్దేశంతో మదన పడిపోతుండడం గమనార్హం. ఆసుపత్రిలో వివిధ రోగులను విచారించగా ఆహారం నాణ్యత కొరత, గుడ్లు, పాలు అందించడంలో చేతివాటం. రోగులకు తినడానికి ఇబ్బందికరంగా ఉందనే వాస్తవాలు వెలుగు చూశాయి.
రోగుల మాటల్లో ఇలా .......
ఆసుపత్రిలో రోగులకు అందించే ఆహారం నాణ్యతగా లేకపోవడం చాలా బాధాకరం. తినాలనిపించినా తినలేక ఇబ్బంది పడుతున్నాం. ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాని పరిస్థితి ఏర్పడింది. ఎవరికైనా చెబితే... మిగతా రోగులు కూడా ఇబ్బంది పడతారు అని ఎవరికి చెప్పకుండా ఉన్నాం. నాణ్యత కొరతే కాక, ఒక్కోసారి రోగులకు అందించే పాలు గుడ్లు ఇవ్వకపోవడం జరుగుతుంది. ఎవరికైనా చెప్పాలంటేనే భయమేస్తుంది. ప్రభుత్వ ఆసుపత్రిలో ఒక రోగి బంధువు ఆవేదన ఇది.

### పెద్దాసుపత్రిలో మామూలే బంధువుల ఆరోపణ

ప్రభుత్వ ఆసుపత్రి గైనిక్ వార్డులో రోగులు బంధువులు వరుసగా కూర్చున్నారు. రిపబ్లిక్ పాత్రికేయులు రోగుల బంధువులను నాణ్యమైన ఆహారం అందుతుందా అని అడగగా... రోగుల బంధువుల మాటల్లో ఇలా.... ఆహారం తినడానికి అంత నాణ్యతగా లేదు. కాకపోతే మాకెందుకు అని ఎవరికి చెప్ప లేకపోతున్నాం. రోగులకు అందించే పాలు, గుడ్లు ఇవ్వరు. ఆహారం తినాలనిపించదు. ఈ పెద్దాసుపత్రిలో అంతా మామూలే అని రోజు బంధువులు మాట్లాడడం బాధాకరం.
రోగులకు అందించే నాణ్యమైన ఆహారం ప్రభుత్వ ఆసుపత్రి ఫుడ్ ఏజెన్సీ నిర్వాకం వ్యవహరిస్తున్న తీరు ఇది. పౌష్టిక ఆహారం దేవుడుకెరుక... కానీ ఆహారం నాణ్యత లేక రోగులు వీటిని తిని మరింత రోగులుగా మారుతున్నారు అనడంలో అతిశయోక్తి లేదు. బలహీనంగా ఉన్న రోగులకు నాణ్యతలేని ఆహారం అందించడం వల్ల అనేక రోగాల బారిన పడుతుండడం గమనార్హం. రోగులకు నాసిరకం ఆహారాన్ని అందజేసి నిర్వాహకులు మాత్రం బిల్లులు సక్రమంగా చేసుకుంటున్నారు.

### స్వచ్ఛంద సంస్థలు అందించే ఆహారమే ఆధారం

ఆసుపత్రిలో రోగులకు అందించే ఆహారం మెనూ బోర్డు దేవుడుకెరుక కానీ రోగులకు అందించే మెనూ ప్రకారం ఆహారం అందడం లేదనే విమర్శలు వెళ్ళు వెతుతున్నాయి. అయితే ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చాలామంది రోగులు ఆసుపత్రి అల్పాహారం,భోజనం తినలేక చాలా ఇబ్బందులు పడుతున్నారు. దీంతో బయట నుంచి ఆహారాన్ని తెప్పించుకుంటున్నారు. లేదా స్వచ్ఛంద సంస్థలు అందించే ఆహారంపై ఆధారపడుతున్నారు. గర్భిణీ స్త్రీల, బాలింతల కుటుంబాల వ్యక్తులు అయితే వారి కష్టాలు వర్ణనాతీతం. ఆసుపత్రి భోజనం తినలేక ఏకంగా ఇంటి భోజనాన్ని తెచ్చుకుంటున్నారు. ఆసుపత్రులకు సుదూర ప్రాంతాల నుంచి వచ్చే రోగుల బంధువులు అనేక ఇబ్బందులతో భోజనాన్ని పెద్ద క్యారీలలో తీసుకొస్తున్నారు.
రోగుల వద్దకు వచ్చే బంధువులు వారితోపాటు ఇంటి భోజనాల క్యారీల లగేజీ మోసుకు రావడం వారికి ఇబ్బందికరంగానే మారింది. ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు వైద్యం అందుతున్నా... నాణ్యమైన పౌష్టిక ఆహారం లేకపోవడంతో రోగులు కోలుకోవడానికి ఆలస్యానికి కారణం అవుతుంది.

### నాసిరకం భోజనం తినడంతో కొత్త రోగాలు

అనంతపురం ఉమ్మడి జిల్లాలో ఆరోగ్య శాఖ మంత్రి ఉన్నప్పటికీ కూడా రోగులకు అందించే నాణ్యమైన ఆహారం నాసిరకంగా ఉన్నప్పటికీ ఏనాడూ మంత్రి పట్టించుకున్న పాపానపోలేదు. ఆసుపత్రులను అన్ని రకాలుగా తీర్చిదిద్దుతున్నామని, రోగులకు అవసరమైయ్యే అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని డప్పు కొడుతున్నారు తప్ప..
నిజానికి ఆస్పత్రికి వచ్చే రోగులకు కనీసం నాణ్యమైన భోజనమూ అందడం లేదు. అయితే అనంతపురం జిల్లా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ఇందుకు నిదర్శనం. ఇక్కడ పెట్టే నాసిరకం భోజనం తినడంతో కొత్త రోగాలు వస్తాయేమో అని రోగులు ఆందోళన చెందుతున్నారు. ఉమ్మడి జిల్లాలో ఆరోగ్య శాఖ మంత్రి ఉన్నప్పటికీ కూడా రోగులకు పౌష్టికాహారం కష్టాలు తీరడం లేదు. గర్భిణీలు, బాలింతల కు ఆహారం అందుతున్నా .. పోషకాహార లోపం వెంటాడుతోంది. దీంతో వారి ఆరోగ్యం క్షమించడమే కాక, వారు రక్తహీనతకు గురయ్యే అవకాశం ఉంది. రోగులకు వైద్యం అందుతున్నా... పౌష్టికాహార లోపం రోగులను పట్టిపీడిస్తోంది. దీంతో రోగులు మరిన్ని రోగాలకు గురయ్యే అవకాశం ఉంది.

### ఆసుపత్రి రోగులకు తప్పని తిప్పలు

అనంతపురం పెద్దసుపత్రిలో జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, ఈఎన్‌టీ, ఆప్తమాలజీ, డెర్మటాలజీతో పాటు మాతా శిశు ఆరోగ్య సేవల కోసం సుదూర ప్రాంతాల నుంచి రోగులు వస్తుంటారు. రోజుకు దాదాపు వెయ్యి నుంచి 12 వందల మంది ఓపీ పేషెంట్లు వస్తుండగా దాదాపుగా 130 నుంచి 150 మంది చికిత్స నిమిత్తం ఆసుపత్రిలో చేరుతుంటారు. వారిలో ఎక్కువ మంది గర్భిణులు, బాలింతలతో పాటు వృద్ధులే ఉంటున్నారు. ఆస్పత్రిలో చేరి చికిత్స పొందుతున్న రోగులు ఇక్కడ పెట్టే భోజనాన్ని తలుచుకుని వణికిపోతున్నారు. నీళ్ల చారు, పలుచని మజ్జిగ, చాలీచాలని అన్నం, నాణ్యత లేని కూరలు తినలేక అవస్థలు పడుతున్నారు. రోజుకు 200 మంది పైగా అంటే దాదాపు నెలకు సుమారు 6 వేల మందికి పైగా సాధారణ డైట్ తీసుకుంటున్నారు. అంటే ఈ లెక్కన ఏడాదికి సుమారు 72 వేల మందికి పైగా ఆహారం అందిస్తున్నారు. కానీ ఆస్పత్రిలో ప్రదర్శించే మెనూకీ రోజూ పెట్టే ఆహారానికి ఏ మాత్రం పొంతన ఉండట్లేదని రోగులు ఆరోపిస్తున్నారు. ఆసుపత్రిలో తినలేక ఆసుపత్రి బయట ఉచితంగా పెట్టే భోజనాన్నే తాము తిని, తమ వారికి తీసుకెళు న్నామని రోగుల బంధువులు చెబుతున్నారు. మరికొంత మంది ఇంటి నుంచి తెచ్చుకుంటున్నట్లు తెలిపారు. నాణ్యతకు పంగనామాలు పెట్టి ఫుడ్ ఏజెన్సీ నిర్వాహకులు మాత్రం అనంతపురం పెద్దసుపత్రిలో నాసిరకం ఆహారానికి మాత్రంసక్రమంగా బిల్లులు చేసుకుని ఉడయిస్తున్నారు.

# చట్టసభలు ఉన్నది కొందరి కోసమేనా ?

**ఏప్రిల్ 16, (రిపబ్లిక్ న్యూస్):**
అంబేడ్కర్ మహాశయుడి జయంతి జరుపుకున్న మరుసటి రోజే..పార్లమెంటులో మహిళా బిల్లు, డీలిడిటేషన్ బిల్లులు చర్చకు వచ్చాయి. నిజానికి ఈ విషయంలో పాపం అంబేడ్కర్ గారు దూరదృష్టితో ఆలోచించి ఉంటే ఆనాడే ఈ అంశాలు రాజ్యాంగంలో ప్రస్తావనకు వచ్చేవి. కానీ ఆయన అందరినీ నమ్మి ఉంటారు. లేదా ఆయన ఆలోచనలను తొక్కిపెట్టి ఉంటారు. మహిళలకు ఆనాడే రిజర్వేషన్లు ప్రకటించి ఉంటే ఇవాళ ఇంతగా రాద్దాంతం జరిగేది కాదు. ఇకపోతే బిల్లు ప్రవేశ పెట్టిన సందర్భంలో లోక్‌సభలో కేవలం 333 మంది మాత్రమే హాజరయ్యారు. మిగతా 210 మంది ఏమయ్యారన్నదే ప్రశ్న. చాలా ముఖ్యమైన బిల్లులు ప్రవేశ పెడతారని తెలిసీ ఈ 210 మంది లోక్‌సభకు రాకపోవడం తీవ్ర నేరంగా పరిగణించాలి. డివిజన్ జరిగితే కేవలం 333 మండి మాద్రమే లోక్‌సభలో ఉన్నట్లు లెకక తేలింది. ఇదొక అంశమైతే.. కొన్ని విషయాలు విన్నప్పుడు తీవ్ర అభ్యంతరం కూడా వ్యక్తం అవుతోంది. ముస్లిం మహిళలకు ప్రత్యేక కోటా ఉండాలని సమాజ్‌వాది పార్టీ డిమాండ్ చేసింది. అంతేగాకుండా ఈ మహిళా బిల్లుకు తొందరెందుకని నిలదీసారు. బిల్లును గతంలోనే ప్రవేశ పెట్టారని, ఇప్పుడు మళ్లీ ప్రవేశ పెట్టడం ఎందుకని కాంగ్రెస్ ఎంపి కెసి వేణుగోపాల్ ప్రశ్నించారు. ఇవన్నీ చూస్తుంటే..అసలు మహిళా బిల్లు పట్ల ఎవరి ఆక్రోశం వారిదే అన్నట్లుగా సభలో వ్యవహారం కనిపించింది. ఇకపోతే పార్లమెంట్ తీరును చూస్తే ఈ బిల్లులపై చర్చ కన్నా, అసలు సభ్యుల ఎంపికపై చర్చ జరగాల్సి ఉంది. కొన్ని పార్టీలు మాఫియాలా తయరయ్యాయా అన్న అనుమానం కలుగుతోంది. పార్లమెంటు, రాష్ట్ర అసెంబ్లీలు వారి గుప్పిట్లోనే ఉంటున్నాయి. కొందరే నిరంతరం ఎంపిలుగా, ఎమ్మెల్యేలుగా ఎన్నికవుతున్నారు. ఇక కుటుంబాలకైతే వేరుగా చెప్పాల్సిన పనిలేదు. ఇలా కొందరి గుప్పిట్లో చట్టసభలు ఉండడం వల్ల చట్టసభల్లో అసవరమైన చర్చలు జరగడం లేదు. ప్రజా సమస్యలు ప్రస్తావనకు రావడం లేదు. లక్షల్లో జీతాలు,విలాసవంతమైన భవనాలు, సెక్యూరిటీ వంటి అదనపు అట్టహాసాలతో వీరే చట్టసభల్లో జీవితాంతం ఊరేగుతున్నారు. కాంగ్రెస్‌లో వారి పరివారమంతా చట్టసభల్లో ఉంది. సోనియా, రాహుల్, ప్రియాంక వంటి వారు ఒకే కుటుంబం నుంచి ఉన్నారు. ఎంఐఎంలో ఓవైసీ నిరంతరాయంగా ఎన్నికవుతున్నారు. అఖిలేశ్ యాదవ్ కటుంబం అటు యూపి అసెంబ్లీ, ఇటు పార్లమెంటులో తిష్ట వేసింది. మోడీ, అమిత్‌షాలు మూడు పర్యాయాలు ఇక్కడే ఉంటున్నారు. రాజ్‌నాథ్ సింగ్, గడ్కరీ ఇలా చెప్పకుంటూ పోతే అన్ని పార్టీలది ఒక్కటే లక్ష్యం. నిరంతరాయంగా చట్టసభల్లో తిష్టవేయడం. ఇలాంటి వారున్నంత కాలం చట్టసభల్లో ప్రజానుకూల చట్టాలు ఎలా వస్తాయి. మహిళల బిల్లు ఎందుకు పాస్ అవుతుంది. మహిళల పట్ల వీరికి ఎందుకు అనుకూలత ఉంటుంది. ఎందుకంటే తమ సీట్లకు ఎసరు వస్తుందేమో అన్న భావనలో అన్ని పార్టీల నేతలు ఉన్నారు. చట్టసభల్లో కొందరే గబ్బిలాల్లా పట్టుకుని వేలాడే పద్దతి పోవాలి. ఒకరికి రెండు పర్యాయాలు మాత్రమే చట్టసభలో ఉండే అవకాశం ఉండాలి. 140 కోట్ల జనాభా ఉన్న ఈ దేశంలో కొందరే చట్టసభల్లో నిరంతరంగా ఉండిపోయే



కాలం పోవాలి. దీనిపై రాజ్యాంగ సవరణ జరగాలి. మోడీకి చిత్తశుద్ద ఉంటే ఈ రకమైన చట్టసవరణకు పూనుకోవాలి. దీంతో చట్టసభలు ప్రక్షాళన జరుగుతాయి. కొత్తతరం చట్టసభల్లోకి వస్తుంది. మహిళా రిజర్వేషన్లను ముందుకు తీసుకువెళ్లే ముఖ్యమైన బిల్లుపై చర్చించి ఆమోదించేందుకే పార్లమెంటు ప్రత్యేక సమావేశాలను నిర్వహిస్తున్నారు. పనిలోపనిగా డీలిమిటేషన్ పక్రియను ముందస్తుగా అమలు పరచడం అంటే..2029 ఎన్నికల్లో అమలు చేయడం లక్ష్యంగా బిల్లు ప్రవేశ పెట్టారు. డీలిమిటేషన్‌తో దేశవ్యాప్తంగా నియోజకవర్గాల సరిహద్దుల మార్పు జరుగనుంది. సీట్ల సంఖ్య పెరగునంది. 2029 లోక్‌సభ ఎన్నికలలో ఈ పునర్విభజన జరిగేలా చట్టం తీసుకుని వచ్చేందుకు కేంద్రంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం నిర్ణయించింది. రాబోయే సార్వత్రిక ఎన్నికల నాటికి 'నారీ శక్తి వందన్ అధినియమ్' అమలును వేగవంతం చేసేందుకు ఉద్దేశించిన ఒక ముఖ్యమైన రాజ్యాంగ సవరణ బిల్లును ఆమోదించే లక్ష్యంతో మూడు రోజుల పాటు పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు ప్రారంభం అయ్యాయి. నిజానికి యూపిఎ పదేళ్ల కాలంలో మహిళా బిల్లును అటకెక్కించారు. కానీ వారు ఇప్పుడు మోడీ ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారు. గతంలోనే ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నిస్తున్నారు. నిజంగానే గత ఎన్నికల్లోనే ఈ చట్టం అమలు చేసి ఉంటే పేచీ వచ్చేది కాదు. కానీ మోడీ ప్రభుత్వం తన రాజకీయాలను తాను ప్రదర్శిస్తోంది. నియోజకవర్గాల పునర్విభజనను 2029 సార్వత్రిక ఎన్నికలలోగానే పూర్తి చేసేందుకే చట్టసభలలో మహిళల ప్రాతినిధ్యాన్ని పెంపుదలకు మోదీ ప్రభుత్వం పూనుకున్నది. 2011 జనాభా గణన ఆధారంగా డీలిమిటేషన్ అమలును ఈ మహిళా రిజర్వేషన్‌తో ముడిపెట్టారు. లోక్‌సభ సభ్యుల సంఖ్యను 543 నుంచి 816కు పెంచడం ద్వారా ప్రస్తుతం పురుషులు కలిగివున్న మొత్తం సీట్ల సంఖ్యను తగ్గించకుండానే 33 శాతం, అంటే ఇంచుమించు 273 సీట్లను మహిళలకు రిజర్వ్ చేసేందుకు నియోజకవర్గాల పునర్విభజన తప్పనిసరి చేసేలా చట్టసవరణకు పూనుకున్నారు. అంటే మోడీ కూడా రాజకీయ ఎత్తుగడలతోనే ఉన్నారు. ఇలా చేయడం వల్ల పాతవారే ఎన్నికవుతారు. అలాగే కొందరి నియోజకవర్గాలు గల్లంతవుతాయి. అయితే మహిళలకు ఎప్పుడో చట్టసభల్లో ప్రాతినిధ్యం దక్కాల్సి ఉంది. మహిళలు అభివృద్ధి సాధించినప్పుడే సమాజం పురోగమిస్తుందనే మన చిరకాల నాగరికతా స్ఫూర్తికి ఇది నిదర్శనంగా నిలుస్తుంది. మహిళలకు రిజర్వేషన్లు కల్పించే ఈ సందర్భం మన రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణమైనది. చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం పెరగాలన్న అంశంలో మాత్రం అందరికీ ఏకాభిప్రాయం ఉన్నా, డీ లిమిటేషన్‌తో ముడిపెట్టడాన్ని సభలో సభ్యులు వ్యతిరేకిస్తున్నారు. అయితే అలా చేయకుంటే ఇప్పుడున్న సీట్లతోనే మహిళలకు సీట్లు సర్దుబాటు చేయడానికి ఏ రాజకీయ పార్టీ సిద్దంగా లేదు. ఇదంతా ఒక ఎత్తయితే చట్టసభలో సభ్యుల పదవీకాలాన్ని నిర్దేశించాలి. ఎన్ని పర్యాయాలు ఎంపిలుగా ఉండాలో, ఎమ్మెల్యేలుగా ఉండాలో నిర్ణయించాలి. కొందరే నిరంతరాయంగా చట్టసభలకు పరిమితం అయ్యే విధానం పోవాలి. ఇది జరిగితే తప్ప భారతప్రజాస్వామ్యానికి అర్థం లేదు.

# విపక్షాల ఐక్యతకు పరీక్షా కాలం

## మహిళా బిల్లుపై పరస్పర విరుద్ద వాదనలు -ఎన్నికల ప్రచారంలో బిజీగా టిఎంసి ఎంపిలు

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 16, (రిపబ్లిక్ న్యూస్):**
పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ప్రవేశపెట్టిన మహిళా రిజర్వేషన్, డీలిమిటేషన్ బిల్లుల నేపథ్యంలో విపక్ష కూటమిలో విభేదాలు బయటపడుతున్నట్టు తెలుస్తోంది. అలాగే వారి మధ్య ఐక్యత లేదని స్పష్టం అవుతోంది. బిల్లును వ్యతిరేకిస్తే తమకు పుట్టగతులు ఉండవన్న భయం కూడా వారిని వెన్నాడుతోంది. పార్లమెంట్‌లో ఈ కీలక బిల్లులపై ఓటింగ్‌కు ముందు జరిగిన సమావేశంలో వివిధ పార్టీలు భిన్నాభిప్రాయాలను వ్యక్తం చేయడమే దీనికి కారణం. కేంద్రం తీసుకొస్తున్న ఈ బిల్లుల ద్వారా లోక్‌సభ, అసెంబ్లీలలో మహిళలకు రిజర్వేషన్ అమలును వేగవంతం చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. అయితే.. ఈ పక్రియను డీలిమిటేషన్‌తో అనుసంధానం చేయడంపై విపక్ష నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. పశ్చిమ బెంగాల్లో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో.. తృణమూల్ కాంగ్రెస్ ఎంపీలు అందరూ పార్లమెంట్‌కు హాజరుకావడం కష్టమవుతోందని ఆ పార్టీకి చెందిన రాజ్యసభ సభ్యురాలు సాగరికా ఘోష్ తెలిపారు. అయితే.. టీఎంసీ వైఖరిని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తప్పుపట్టారు. విపక్ష ఎంపీలు ఓటింగ్‌కు హాజరు కాకపోతే అది ప్రభుత్వానికి మద్దతు ఇచ్చినట్లే అవుతుందని హెచ్చరించినట్టు సమాచారం. అన్ని పార్టీలు తప్పనిసరిగా హాజరై బిల్లును వ్యతిరేకించాలని ఆయన కోరారు. ఇదిలా ఉండగా.. తమిళనాడులోనూ అసెంబ్లీ ఎన్నికలు




జరుగుతున్నప్పటికీ డీఎంకే ఎంపీలు పూర్తి స్థాయిలో హాజరవుతారని ఆ పార్టీ ప్రతినిధి టీఆర్.బాలు స్పష్టం చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు తాము వ్యతిరేకం కాదని కొందరు విపక్ష నేతలు ఇప్పటికే తమ అభిప్రాయాలను వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ఏది ఏమైనా మహిళా రిజర్వేషన్ బిల్లు రాజకీయంగా కొత్త సమీకరణాలకు దారితీస్తుండగా.. విపక్ష ఐక్యతకు ఇది పరీక్ష కాలంగా మారింది. మహిళల రిజర్వేషన్ల అమలు, నియోజకవర్గ పునర్విభజన బిల్లులపై కాంగ్రెస్ నేత సోనియా గాంధీ తాజాగా స్పందించారు. మీడియా ప్రతినిధుల ప్రశ్నలకు స్పందిస్తూ తమ పార్టీ వైఖరిని ముందే తెలియజేశామని అన్నారు. ఈ విషయంలో అదనంగా తాను చెప్పాల్సిందేమీ లేదని పేర్కొన్నారు.ఇందుకు సంబంధించిన బిల్లులను గురువారం కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ మేఘ్‌వాల్, హోం మంత్రి అమిత్‌షా లోక్‌సభ ముందుకు తీసుకొచ్చారు. 131వ రాజ్యాంగసవరణ బిల్లు, డీలిమిటేషన్ బిల్లులను మంత్రి మేఘ్‌వాల్ ప్రవేశపెట్టగా, కేంద్రపాలిత ప్రాంతాల్లో నియోజకవర్గాలకు సంబంధించిన బిల్లును అమిత్ షా సభ ముందు పెట్టారు. బిల్లులను అనుమతించాలా? వద్దా? అన్న అంశంపై ఓటింగ్ జరగ్గా మెజారిటీ సభ్యులు అనుకూలంగా ఓటు వేశారు.

# వేసవి రద్దీకి అనుగుణంగా రైళ్లు

## అనంత మీదుగా యశ్వంతపూర్-జల్పైగురి మధ్య రెండు ట్రైన్స్

**అనంతపురం,ఏప్రిల్ 16, (రిపబ్లిక్ న్యూస్):**
వేసవి రద్దీని దృష్టిలో ఉంచుకుని అనంతపురం మీదుగా యశ్వంతపూర్-జల్పైగురి మధ్య రెండు ట్రిప్పుల ప్రత్యేక రైలు నడపనున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. యశ్వంతపూర్-న్యూ జల్పైగురి ప్రత్యేక రైలు (నం. 06567) ఈనెల 17, 24 తేదీల్లో (శుక్రవారాల్లో) యశ్వంతపూర్‌లో ఉదయం 7 గంటలకు బయలుదేరి మూడోరోజు



సోమవారం ఉదయం 7 గంటలకు గమ్యస్థానానికి చేరుకుంటుందన్నారు. దీని తిరుగు ప్రయాణపు రైలు (నం.06568) ఈనెల 20, 27 తేదీల్లో (సోమవారాల్లో) న్యూ జల్పైగురి స్టేషన్‌లో ఉదయం 8.30కి బయలుదేరి మూడో రోజైన గురువారం ఉదయం 9.55 గంటలకు బెంగళూరు కంటోన్మెంటు స్టేషన్‌కు చేరుకుంటుందన్నారు. ఈ రైలు యల్హంక, హిందూపురం, ధర్మవరం, అనంతపురం, గుత్తి, డోన్, నంద్యాల, మార్కాపూర్ రోడ్, నరసరావుపేట, గుంటూరు, విజయవాడ, రాజమండ్రి, కొత్తవలస, విజయనదరం, శ్రీకాకుళం రోడ్డు, పలాస, బ్రహ్మపూర్, బాలుగావ్, ఖుర్దా రోడ్, భువనేశ్వర్, కటక్, జాజ్‌పూర్ కెయోంజహార్ రోడ్, భద్రక్, ఖరగ్‌పూర్, అందుల్, డాన్కుని, బర్ధమాన్, బోల్పూర్ (శాంతినికేతన్), రాంపూర్ హట్, న్యూ ఫరక్కా, మాల్దా టౌన్, కిష్నాగంజ్ స్టేషన్ల మీదుగా వెళ్తుందన్నారు. ప్రయాణికుల రద్దీ నియంత్రణకు యశ్వంతపూర్-సహార్స మధ్య వయా గుత్తి మూడు ట్రిప్పుల ప్రత్యక వీక్లీ రైలును నడపనున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. సహార్స- యశ్వంతపూర్ ప్రత్యేక రైలు (నం. 05551)ఈ నెల 16 నుంచి 30వ తేదీ వరకూ గురువారాల్లో రాత్రి 10.25 గంటలకు సహార్సలో బయలుదేరి రెండు రోజుల తర్వాత శనివారం రాత్రి 10.30కి యశ్వంతపూర్‌కు చేరుకుంటుందన్నారు. దీని తిరుగు ప్రయాణపు రైలు (నం. 05552) ఈ నెల 19 నుంచి మే 3వ తేదీ వరకూ ఆదివారాల్లో ఉదయం 7 గంటలకు యశ్వంతపూర్‌లో బయలుదేరి రెండు రోజుల తర్వాత మంగళవారం ఉదయం 11 గంటలకు సహార్సకు చేరుతుందన్నారు. ఈ రైలు సిమ్రి భక్తియార్పూర్, మన్సి, ఖగారియా, బెగుసరాయ్, న్యూ బరౌని, కియుల్, ఝూఝా, జసిది, మధుపూర్, చిత్తరంజన్, అశన్‌సోల్, దుర్గాపూర్, బర్ధామన్, డంకుని, ఖరగ్‌పూర్, బేలేశ్వర్, భద్రక్, కటక్, భువనేశ్వర్, ఖుర్దా రోడ్, విజయనగరం, విశాఖపట్టణం, దువ్వాడ, విజయవాడ, గుత్తి, ధర్మవరం, హిందూపురం, యల్హంక స్టేషన్ల మీదుగా వెళ్తుందన్నారు.

# పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన

## పనులను ఎస్‌ఎమ్‌సీలకు అప్పగించాలి

## స్కూళ్లలో ప్రవేశాల పెంపునకు డోర్ టు డోర్ క్యాంపెయిన్

## మంత్రి నారా లోకేశ్ ఆదేశాలు

**అమరావతిఏప్రిల్ 16, (రిపబ్లిక్ న్యూస్):**
పాఠశాలల్లో మౌలిక సదుపాయాల పనులను ఎస్ఎమ్‌సీలకు అప్పగించాలని అధికారులను మంత్రి నారా లోకేశ్ ఆదేశించారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలను 3 స్టార్‌కు చేర్చేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ స్కూళ్లలో ప్రవేశాల పెంపుదలకు డోర్ టు డోర్ క్యాంపెయిన్ నిర్వహించాలని చెప్పారు. ప్రభుత్వ కాలేజీల్లో అత్యుత్తమ మార్కులపై ప్రచారం కల్పించాలని అధికారులను మంత్రి నారా లోకేశ్ ఆదేశించారు. పాఠశాల, ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులతో



మంత్రి నారా లోకేశ్ ఉండవల్లిలోని నివాసంలో గురువారం సమీక్ష నిర్వహించారు. నాణ్యమైన విద్యా బోధనకు ముఖ ఆధారిత హాజరు ఉపయుక్తంగా ఉంటుందని చెప్పారు. ఉన్నత విద్యా సంస్థల్లో మరింత పారదర్శకత కోసం వచ్చే విద్యా సంవత్సరం నుంచి అమలు చేయనున్న ఫేస్ రికగ్నిషన్ అటెండెన్స్ విషయంలో పకడ్బందీ చర్యలు చేపట్టాలని మంత్రి నారా లోకేష్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ అన్ ఎయిడెడ్ డిగ్రీ, ఇంజనీరింగ్ తదితర ఉన్నత విద్యా సంస్థల వివరాలతో పాటు సిబ్బంది, విద్యార్థుల ముఖ ఆధారిత గుర్తింపు కోసం ఇప్పటివరకు చేపట్టిన చర్యలపై మంత్రి ఆరా తీశారు.

# మహిళా బిల్లు, పునర్విభజనపై మొసలి కన్నీళు

## డిఎంకె తీరుపై మండిపడ్డ బిజెపి ఎంపి తేజస్వీ సూర్య

## రేవంత్ హైబ్రీడ్ మోడల్‌పైనా ఆగ్రహం

## కాంగ్రెస్ తీరుపై మండిపడుతూ..ఎపి విభజనపై వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 16, (రిపబ్లిక్ న్యూస్):**
లోక్‌సభలో నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్ బిల్లుపై జరుగుతున్న చర్చ సందర్భంగా కర్ణాటకకు చెందిన బీజేపీ యువ ఎంపీ తేజస్వి సూర్య విపక్షాలపై, ప్రధానంగా డీఎంకే పార్టీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అలాగే తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి హైబ్రీడ్ మోడల్‌పైనా విమర్శలు గుప్పించారు. పునర్విభజన వల్ల దక్షిణాది రాష్ట్రాలకు ప్రాతినిధ్యం తగ్గుతుందంటూ డీఎంకే చేస్తున్న వాదనలను ఆయన 'మొసలి కన్నీళ్లు'గా అభివర్ణించారు. 'ప్రతి పౌరుడి ఓటుకు సమాన విలువ ఉండాలన్నది రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు అన్నారు. జనాభా ప్రాతిపదికన స్థానాల కేటాయింపు జరగడం ప్రజాస్వామ్య సూత్రం' అని తేజస్వి సూర్య పేర్కొన్నారు. డీఎంకే వంటి పార్టీలు కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం ఉత్తరాది-దక్షిణాది విభజనను సృష్టించాలని చూస్తున్నాయని ఆయన ఆరోపించారు. దక్షిణాది రాష్ట్రాల సీట్లు తగ్గుతాయనే ఆందోళనలను



ఆయన తోసిపుచ్చారు. 'ప్రధాని మోదీ నాయకత్వంలో ఏ ఒక్క రాష్ట్రానికీ అన్యాయం జరగదు. మొత్తం సీట్ల సంఖ్య పెరగడం వల్ల అన్ని ప్రాంతాలకు ప్రాతినిధ్యం మెరుగుపడుతుందే తప్ప తగ్గదని ఆయన స్పష్టం చేశారు. కేవలం భయాందోళనలు సృష్టించడం ద్వారా మహిళా రిజర్వేషన్ల అమలును అడ్డుకోవాలని డీఎంకే ప్రయత్నిస్తోందని విమర్శించారు. గతంలో మహిళా బిల్లును అడ్డుకున్న పార్టీలతో డీఎంకే జట్టు కట్టిందని, ఇప్పుడు మహిళల కోసం మాట్లాడుతుండటం హాస్యాస్పదమని ఆయన ఎద్దేవా చేశారు. 2029 నాటికి మహిళలకు 33 శాతం కోటాను అమలు చేయాలన్న ప్రభుత్వ సంకల్పాన్ని అడ్డుకోవడానికి డీఎంకే కుంటి సాకులు వెతుకుతోందని మండిపడ్డారు.పునర్విభజన అనేది జనాభా గణాంకాల ప్రకారం జరిగే రాజ్యాంగబద్ధమైన పక్రియ అని, దీనిని రాజకీయ కోణంలో చూడటం సరికాదని తేజస్వి సూర్య తన ప్రసంగంలో నొక్కి చెప్పారు. ఈ బిల్లుల ద్వారా భారతదేశ పార్లమెంటరీ వ్యవస్థలో మహిళలకు సరైన గౌరవం లభిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఇకపోతే తెలంగాణ సిఎం హైబ్రిడ్ మోడల్‌ను ఆయన ఫూలిష్ ఆర్యగుమెంట్‌గా అభివర్ణించారు. జిఎస్‌డిపి అంటూ చేసిన వ్యాఖ్యలు సరికావన్నారు. ఇది రాజ్యాంగం ప్రకారం చెల్లదని అన్నారు. అలాగే తెలంగాణ ఏర్పాటుపై బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య వివాదాస్పద కామెంట్స్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ను పాకిస్తాన్ తో పోల్చారు. బ్రిటీష్ వారి కంటే చెత్తగా ఏపీని విభజించారని ఆరోపించారు. భారత్ నుంచి పాకిస్తాన్ ను విడదీసినట్లుగా ఏపీని విభజించారని అన్నారు. ఇలాంటి విధానాలతో ఉన్న కాంగ్రెస్ ముఖ్యమంత్రి హైబ్రీడ్ మోడల్ అంటూ చేస్తున్న వాదనలను తిప్పి కొట్టారు. జిఎస్‌డిపి బాగా ఉన్నప్పుడు సీట్లు పెంచితే...తగ్గితే సీట్లు తగ్గించాలా అంటూ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ విధానాలే ఇలా ఉంటాయని అన్నారు.

# జలధార - జలహారతి కార్యక్రమంలో ప్రజల భాగస్వామ్యం కీలకం: కలెక్టర్

**ఎద్దుపెంట వాటర్‌షెడ్ ప్రాజెక్ట్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ -'రిడ్జ్ టు వ్యాలీ' విధానంతో నీటి సంరక్షణకు ప్రాధాన్యం**

**భూగర్భ జలాల పెంపుకు విస్తృత చర్యలు -హార్టికల్చర్ హబ్‌గా అభివృద్ధి లక్ష్యం -7 గ్రామాలకు ఉపయోగపడే నీటి నిల్వ ప్రాజెక్ట్‌కు ఆమోదం**





**నంద్యాల బ్యూరో, ఏప్రిల్ 16 , (రిపబ్లిక్ న్యూస్):**
జిల్లాలో అమలవుతున్న 'జలధార – జల హారతి' కార్యక్రమంలో ప్రజలు విస్తృతంగా భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పిలుపునిచ్చారు. గురువారం డోన్ మండలం ఉంగరానిగుండ్ల గ్రామంలోని ఎద్దుపెంట వాటర్‌షెడ్ ప్రాజెక్టును ఆమె ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జలవనరుల శాఖ ఎస్ఈ శివశంకర్ రెడ్డి, భూగర్భ జల అధికారి రఘురాం, డ్వామా పీడీ సూర్యనారాయణ, డోన్ ఆర్డీఓ నరసింహులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన '100 రోజుల జలధార' కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేస్తూ భూగర్భ జలాల పెంపుపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రాంతంలో రాళ్లకు తక్కువ రంధ్రాలు ఉండటంతో వర్షపు నీరు భూమిలోకి చొరబడకుండా పారిపోవడం వల్ల నీటి కొరత ఏర్పడుతోందని వివరించారు. 'రిడ్జ్ టు వ్యాలీ' విధానంలో నీటి సంరక్షణ పనులు చేపడుతున్నట్లు పేర్కొంటూ, వర్షపు నీటిని నిల్వ చేసి భూగర్భంలోకి ఇంకించే చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఇప్పటికే పర్కొలేషన్ ట్యాంకులు, డగ్ అవుట్ పాండ్లు, రాక్ ఫిల్ డ్యామ్‌లు, చెక్ డ్యామ్‌లు నిర్మించి నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచినట్లు చెప్పారు. ఎద్దుపెంట రిజర్వ్ ఫారెస్ట్ నుండి వచ్చే సహజ వాగులను శుభ్రపరిచి నీటి ప్రవాహాన్ని మెరుగుపరచాలని ఉపాధి హామీ సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. అలాగే ఫారెస్ట్-రెవెన్యూ సరిహద్దులో కొత్త పర్కొలేషన్ ట్యాంక్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. గ్రామస్తుల అభ్యర్థన మేరకు కొత్త పనులకు 7-10 రోజుల్లో అనుమతులు మంజూరు చేసి వేగంగా పూర్తి చేయిస్తామని హామీ ఇచ్చారు. జిల్లా భౌగోళిక పరిస్థితులను వివరిస్తూ, అడవులు, సాగునీటి ప్రాంతాలు, ఖనిజ వనరులు ఉన్న ప్రాంతాలుగా విభజన ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో అభివృద్ధికి విస్తృత అవకాశాలు ఉన్నాయని, రైతులు అందుబాటులో ఉన్న పథకాలను వినియోగించుకోవాలని సూచించారు. ఉద్యానవన పంటలను ప్రోత్సహించేందుకు మట్టి పరీక్షలు నిర్వహించి, డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింక్లర్లు, ప్యాక్ హౌస్‌లు, కమ్యూనిటీ ఫామ్ పాండ్లు వంటి సదుపాయాలు కల్పించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. వచ్చే రెండు నుండి మూడు సంవత్సరాల్లో ఈ ప్రాంతాన్ని హార్టికల్చర్ హబ్‌గా అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. ఎర్ర నేలలకు అనుకూలంగా కందులు వంటి పంటలను ఉద్యానవన పంటలతో కలిపి సాగు చేస్తే రైతులకు అధిక ఆదాయం సాధ్యమవుతుందని సూచించారు. ఏడు గ్రామాలకు ఉపయోగపడే నీటి నిల్వ ప్రాజెక్టుకు ఆమోదం తెలుపుతూ, 'బొబ్బరాల కుంట'పై మరో ట్యాంక్ నిర్మాణాన్ని ఉపాధి హామీ పథకం కింద పరిశీలించనున్నట్లు తెలిపారు. ఐదో తరగతి వరకు ఉన్న పాఠశాలకు కాంపౌండ్ వాల్ నిర్మాణానికి 10 రోజుల్లో అంచనాలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

# ఎకో టూరిజం అభివృద్ధికి సిఎస్ఆర్ నిధుల వినియోగం

**అటవీ భూముల పరిరక్షణకు చర్యలు చేపట్టండి -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**




**నంద్యాల బ్యూరో, ఏప్రిల్ (రిపబ్లిక్ న్యూస్):**
జిల్లాలో ఎకో టూరిజం అభివృద్ధికి జూ= నిధులను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సూచించారు. గురువారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో అటవీ శాఖకు సంబంధించిన వివిధ అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, జిల్లా ఎస్పీ సునీల్ షెరాణ్, ప్రాజెక్ట్ టైగర్ డిప్యూటీ డైరెక్టర్ అనురాగ్ మీనా, ఆత్మకూరు డిప్యూటీ డైరెక్టర్ విఘ్నేష్ అపావు, డీఎఫ్ఓ నాగమునీశ్వరి, డిఆర్ఓ రామునాయక్, సర్వే ఏడీ శ్రీరామ్ మోహన్, డీఎంజీవో వేణుగోపాల్, దేవాదాయ శాఖ అధికారి మోహన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో ఎకో టూరిజం అభివృద్ధికి కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ నిధులను వినియోగించుకోవాలన్నారు. దీనివల్ల పర్యాటకుల రాక పెరిగి, వారికి ఆహ్లాదకర వాతావరణం కల్పించవచ్చని తెలిపారు. ఈ దిశగా తగిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అటవీ శాఖ అధికారులకు ఆదేశించారు. కృష్ణనందిలో నిర్వహించిన జాయింట్ ఇన్స్పెక్షన్ అనంతరం కొంత ప్రాంతాన్ని అటవీ భూమిగా గుర్తించినట్లు పేర్కొంటూ, అక్కడ ఉన్న విద్యుత్ కనెక్షన్లను తొలగించి సరిహద్దులను స్పష్టంగా గుర్తించాలని సూచించారు. బ్యాంబూ ప్రాజెక్ట్ అమలుకు హార్టికల్చర్ శాఖతో సమన్వయం చేసుకుని అవసరమైన సహకారం పొందాలని తెలిపారు. బనగానపల్లె మండలం గులాంఅలీబాద్‌లో ఫారెస్ట్ యాక్ట్ సెక్షన్ 16 కింద డీకేటీ రద్దు మరియు ఆక్రమణలపై సమగ్ర అధ్యయనం చేసి నివేదిక సమర్పించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. పచ్చర్ల ప్రాంతంలో రోడ్ల నిర్మాణానికి ఇబ్బంది లేకపోయినా, గ్రామ పంచాయతీ చెత్త పారవేత సమస్యపై జిల్లా పంచాయతీ అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సర్వనరసింహ స్వామి దేవాలయం అభివృద్ధికి అవసరమైన పాత గెజిట్ ప్రతులను సమర్పించాలని దేవాదాయ శాఖ అధికారిని ఆదేశించారు. రెవెన్యూ రికార్డుల్లో అటవీ భూముల వివరాలపై ముగ్గురు డీఎఫ్ఓలు, రెవెన్యూ అధికారులు సమన్వయంతో సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఆత్మకూరు పరిధిలో రిజర్వ్ ఫారెస్ట్‌గా వెబ్‌ల్యాండ్‌లో నమోదు చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని, అలాగే శ్రీశైలం దేవస్థానం నుంచి రావాల్సిన నిధులను త్వరితగతిన మంజూరు చేయించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అటవీ చెక్‌పోస్టులను పోలీస్ కంట్రోల్ రూమ్‌తో అనుసంధానం చేసి భద్రతను మెరుగుపరచాలని, లోతైన అటవీ ప్రాంతాలకు వెళ్లే సందర్భాల్లో సమాచారం పంచుకునే వ్యవస్థను బలోపేతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా ఎస్పీ సునీల్ షెరాణ్ మాట్లాడుతూ, శ్రీశైలం ముఖద్వారం నుంచి సాక్షి గణపతి ఆలయం వరకు అధిక రద్దీ ఉన్న నేపథ్యంలో రహదారులను వెడల్పు చేయడం, సాక్షి గణపతి ఆలయం వద్ద పార్కింగ్ సౌకర్యాలను విస్తరించడంపై చర్యలు తీసుకోవాలని సూచించారు.

# ఇంటర్మీడియట్ ఫలితాలలో వెలాసిటీ విద్యార్థుల హవా

**ఆరంభం నుండి అదే సంచలనం అద్వితీయ ఫలితాల ప్రభంజనం !**









**నంద్యాల ఏప్రిల్ 16 (రిపబ్లిక్ న్యూస్) :**
పట్టణంలో స్థానిక పద్మావతి నగర్ నందు గల వెలాసిటీ జూనియర్ కళాశాల విద్యార్థులు బుధవారం ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో సంచలన మార్కులు సాధించారని కళాశాల కరస్పాండెంట్ కే శ్రీనివాసరావు తెలియజేశారు.

గురువారం ఏర్పాటు చేసిన అభినందన సభలో కరెస్పాండెంట్ శ్రీనివాసరావు మాట్లాడుతూ కళాశాల ఆరంభం నుండి విద్యార్థులు అద్భుత ఫలితాలను సాధిస్తూ ప్రతిష్టాత్మకమైన ఐఐటి కళాశాలలో సీట్లు , అలాగే బోర్డ్ ఎగ్జామ్స్ లో అత్యుత్తమ ఫలితాలను సాధిస్తున్నారని సంతోషాన్ని వ్యక్తం చేశారు. 2026 జనవరిలో నిర్వహించిన జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో కళాశాల విద్యార్థిని ఎం మనిషా 99.23 పర్సంటైల్ సాధించి టాపర్ గా నిలిచారని, అలాగే కె తనీష్ 96.54 పర్సంటైల్ సాధించి జాతీయస్థాయిలో వెలాసిటి ఖ్యాతిని నిలిపారు.

ప్రిన్సిపల్ & అకడమిక్ హెడ్ మాధవీ లత మాట్లాడుతూ జూనియర్ ఎంపీసీ విభాగంలో కె.తేజశ్రీ - 464 మార్కులు , బి. శ్రావణి 463 మార్కులు, పి. భార్గవి 463 మార్కులు, ఎస్. రియాజుద్దీన్ 463 మార్కులు, డి. చాంద్ భాషా 460 మార్కులు, జె. భవిత 460 మార్కులు, పి జ్యోతిక 460 మార్కులు తో పాటు ప్రతి నలుగురిలో ఒకరు 400 పైగా మార్కులు సాధించారు.

జూనియర్ బైపీసీ విభాగంలో వీ. ప్రియదర్శిని 442 మార్కుల తో పాటు అత్యధికంగా 75 మంది జూనియర్ విద్యార్థులు 400 పైగా మార్కులు సాధించడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు.

సీనియర్ ఎంపీసీ విభాగంలో దీ.సంజన 986 మార్కులు , చీ. యశస్వి 982 మార్కులు, ఖ. రోహిత్ కుమార్ 981 మార్కులు, వీ. గౌరి 980 మార్కులతో పాటు ప్రతి ముగ్గురిలో ఒకరు 900 పైగా మార్కులు సాధించారని తెలియజేశారు.

అలాగే సీనియర్ బైపీసీ విభాగంలో ా.సమర ఫాతిమా 979 మార్కులు, ా. సమీరా సమ్రీన్ 978 మార్కులు,
ా. రేష్మ 978 మార్కులు తో పాటు 73 మంది సీనియర్ విద్యార్థులు 900 పైగా మార్కులు సాధించి కళాశాల ప్రతిభను రాష్ట్ర స్థాయిలో ఇనుమడింప చేశారని తెలియజేశారు.

అనంతరం .. పరీక్షలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సన్మానించారు. ఇంతటి ఘన విజయాన్ని సాధించడానికి కృషి చేసిన అధ్యాపక బృందాన్ని అభినందించారు . ఈ అభినందన సభలో కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నీటి సంరక్షణలో సాగునీటి సంఘాల కీలక పాత్ర

**జలధార జల హారతి కార్యక్రమం సమర్థవంతంగా అమలు చేయాలి: కలెక్టర్ డా. ఏ.సిరి**





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 16)**
జిల్లాలో నీటి భద్రత, సంరక్షణలో సాగునీటి సంఘాల పాత్ర అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ డా. ఏ.సిరి పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో జలధార జల హారతి కార్యక్రమ నిర్వహణపై సాగునీటి సంఘాల అధ్యక్షులు, జలవనరుల శాఖ అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. జిల్లాలో ఈ కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యతతో అమలు చేయాలని, భూగర్భ జలాల పెంపు, నీటి వనరుల సంరక్షణ, సాగునీటి వ్యవస్థ బలోపేతం లక్ష్యంగా చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామాల్లోని చెరువులు, కుంటలు, కాల్వలను శుభ్రపరచడం, అనుసంధానం చేయడం, చెక్‌డ్యామ్‌లు నిర్మించడం, వర్షపు నీటిని నిల్వ చేయడం వంటి చర్యలపై దృష్టి పెట్టాలని తెలిపారు.
ప్రతి గ్రామంలో నీటి వినియోగంపై అవగాహన పెంచి, భూగర్భ జలాలను పెంచే చర్యలు తీసుకోవాలని సూచించారు. గత ఏడాది మంచి వర్షాల కారణంగా జిల్లాలో భూగర్భ జల మట్టం సగటున 6.6 మీటర్లకు చేరుకున్నప్పటికీ, కోసిగి ప్రాంతంలో అది 27 మీటర్ల లోతులో ఉందని వెల్లడించారు.
జిల్లాలో కేవలం 20 శాతం భూముల్లోనే నీటి సరఫరా ద్వారా సాగు జరుగుతుండగా, మిగిలిన 80 శాతం వర్షాధారంగా ఉందని పేర్కొన్నారు. వరి పంటకు అధికంగా నీరు వినియోగమవుతున్నందున ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించాలని సూచించారు.
జలవనరుల శాఖతో పాటు అటవీ, పంచాయతీ రాజ్, వ్యవసాయ, పశుసంవర్ధక, డ్వామా శాఖలు సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని అమలు చేయాలని అధికారులకు ఆదేశించారు. తుంగభద్ర ఎల్ఎల్సీ కాలువ మరమ్మత్తుల కోసం రూ.380 కోట్ల ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపినట్లు తెలిపారు.
ఈ సమావేశంలో ఇరిగేషన్ ఎస్ఈ బాలచంద్రారెడ్డి, ఏపీ స్పేస్ అప్లికేషన్ సెంటర్ మూర్తి, ఈఈ వెంకటరాముడు, డీఈలు, సాగునీటి సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# సీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ఉద్యమానికి ప్రతి ఒక్క సీమ బిడ్డ సిద్ధమవ్వాలి

**డా. తలారి రంగయ్య పిలుపు**



**కర్నూల్ ప్రతినిధి, ఏప్రిల్ 16, (రిపబ్లిక్ న్యూస్):**
రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులుసమాలోచన పేరుతో కర్నూల్ లోని గుత్తిరోడ్డులో ఉన్న శ్రీ లక్ష్మి ఫంక్షన్ హాల్‌లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎస్వీ మోహన్ రెడ్డి గారి అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న వారిని ఉద్దేశించి రాయలసీమ అభివృద్ధికి కీలకమైన లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు సాధన కోసం ప్రతి ఒక్క రాయలసీమ బిడ్డ సిద్ధంగా ఉండాలని మాజీ పార్లమెంట్ సభ్యులు, కళ్యాణదుర్గం అసెంబ్లీ నియోజకవర్గం సమన్వయా కర్త డా . తలారి రంగయ్య పిలుపునిచ్చారు. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రాంతంలో ఉన్న నీటి కొరత సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు.

**ప్రజలు పాల్గొని ఉద్యమాన్ని విజయవంతం చేయాలి**

రైతుల సంక్షేమం, ప్రాంతీయ సమతుల్య అభివృద్ధి దృష్ట్యా ఈ ఉద్యమం అత్యంత అవసరమని ఆయన తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా ఈ ఉద్యమంలో పాల్గొని, రాయలసీమ హక్కుల సాధన కోసం ముందుకు రావాలని కోరారు. రాబోయే రోజుల్లో అనేక కార్యక్రమాల్లో ప్రజలు భారీగా పాల్గొని ఉద్యమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ ఎంపీ, ఎమ్మెల్యే అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి , ప్రోగ్రాం కోఆర్డినేటర్ సాకే శైలజానాథ్ , మాజీ ఎంపీ, బుట్టా రేణుక , ఎమ్మెల్యేలు విరూపాక్ష , బాల నాగిరెడ్డి, ఎమ్మెల్సీ మధుసూదన్ , మాజీ ఎమ్మెల్సీ ప్రభాకర్ రెడ్డి, అసెంబ్లీ నియోజకవర్గాల సమన్వయకర్తలు , మాజీ ఎమ్మెల్యేలు కాటసాని రాంభూపాల్ రెడ్డి, సాయి ప్రసాద్ రెడ్డి, డి, శ్రీ దేవి, రాజీవ్ రెడ్డి, జెడ్పీ చైర్మన్ పాపిరెడ్డి, మాజీ మేయర్ బీవై రామయ్య, ఏడీసీసీ చైర్ పర్సన్ విజయ మనోహరి, పార్లమెంట్ పరిశీలకులు జ్ఞానేశ్వర్ రెడ్డి, ప్రోగ్రాం కో ఆర్డినేటర్ మంజునాథ్ యాదవ్, మహిళా విభాగం శ్వేత రెడ్డి, అసెంబ్లీ నియోజకవర్గాల పరిశీలకులు, పీఏసీ, సీఈసీ, ఎస్ఈసీ సభ్యులు, పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు, పార్టీ రాష్ట్ర, జిల్లా అనుబంధ విభాగాల అధ్యక్షులు, అనుబంధ విభాగాల కమిటీ సభ్యులు, జిల్లా పార్టీ కమిటీ సభ్యులు, నగర, పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు ఇతర నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఫాతిమా హైస్కూల్ పూర్వ విద్యార్థులు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎన్ఎండి ఫయాజ్.



**నంద్యాల ఏప్రిల్ 16 (రిపబ్లిక్ న్యూస్) :**
నంద్యాల పట్టణంలోని స్థానిక సంజీవనగర్ గేటు నుంచి బస్టాండ్‌కు వెళ్లే ప్రధాన మార్గంలో ఏర్పాటు చేసిన ఉచిత చలివేంద్రాన్ని గురువారం టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ ముఖ్య అతిథిగా హాజరై, రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ఫాతిమా హైస్కూల్ 1990-91 ఎస్.ఎస్.సి బ్యాచ్ మిత్రుల ఆధ్వర్యంలో వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని, బాటసారుల దాహార్తిని తీర్చేందుకు ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ.. ఎండలు తీవ్రంగా ఉన్న ఈ సమయంలో ప్రజల సౌకర్యార్థం చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. చదువుకున్న పాఠశాల మిత్రులందరూ ఒకటై ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం స్ఫూర్తిదాయకమని ఆయన తెలిపారు . స్వచ్ఛమైన చల్లని మజ్జిగ, తాగునీరు ప్రజలకు అందుబాటులో ఉంచడం పట్ల నిర్వాహకులను ఆయన అభినందించారు.
ఈ కార్యక్రమంలో ఫాతిమా హైస్కూల్ 1990-91 బ్యాచ్ పూర్వ విద్యార్థులు కొమ్ము శ్రీహరి, జిల్లెల్ల శ్రీరాములు, బాలు మరియు స్థానిక నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com